http://www.agnidharanews.com
# అగ్నిధార
నిజాల నిప్పు కణిక
శుక్రవారం 6 మార్చి 2026
ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్
పేజీలు : 5 వెల : 5/-
Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు
సెల్ : 80088 17828

### అసోంలో డోనర్ ప్రాజెక్టుల
# పురోగతి భేష్



- డబుల్ ఇంజన్ సర్కార్ తో తీవ్రవాద ప్రాబల్యం పూర్తిగా తగ్గిపోయింది
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- అస్సాం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రాయోజిత సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు వేగవంతంగా కొనసాగుతోంది

**హైదరాబాద్**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో 10 వేల మంది ఉల్ఫా తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిశారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాల్లోనూ పురోగతినరేంద్రమోదీ ప్రభుత్వ ప్రోత్సాహంవల్లే ఇదంతా సాధ్యమైందన్న అసోం అధికారులు. క్రైం రేట్ తగ్గడంతో పాటు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగిందని వెల్లడిగౌహతిలోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్. - మిగతా3లో



### శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం
- సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు
- యుద్ధాలకు ముగింపు పలకాలి
- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం

# సస్పెన్స్‌కు తెర
### రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మనుసింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు



- రెండు రాజ్యసభ స్థానాల భర్తీపై సస్పెన్స్‌కు తెరదించిన కాంగ్రెస్
- రాష్ట్రం నుంచి అభిషేక్ మనుసింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి ఖరారు
- మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో నామినేషన్లు దాఖలు

**హైదరాబాద్**

రాష్ట్రం నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మనుసింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్న మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి నామపత్రాలు అందించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. నామినేషన్ వేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. రాష్ట్రంలో ఖాళీ అయిన రెండు స్థానాలకు కాంగ్రెస్ అధిష్ఠానం మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డికి అవకాశం కల్పించింది. రాష్ట్రం నుంచి ఖాళీ అయిన రెండు రాజ్యసభ స్థానాల భర్తీ కోసం - మిగతా3లో

## బీహార్‌లో బీజేపీకా బాస్?
బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న కారణంగా బీజేపీ నుంచి ముఖ్యమంత్రి స్థానం దక్కించుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం

రాజ్యసభకు నితీష్.. లః బీహార్ సీఎం రేసులో ఇద్దరు?

బీహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టవచ్చు

సీఎం రేసు కోసం నిత్యానంద్ రాయ్ కూడా పోటీలో ఉన్నారు





### రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం నీతీశ్ కుమార్ నామినేషన్
- ఇక పెద్దల సభకు వెళ్లనున్న బిహార్ సీఎం నీతీశ్
- రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



### ఎలాంటి సమయంలోనైనా చమురు సరఫరా చేయడానికి మేం సిద్ధం
- అంతర్జాతీయ పరిస్థితులు ఎలా ఉన్నా భారత్‌కు ఆయిల్ ఇచ్చేందుకు సిద్ధమన్న రష్యా రాయబారి



### ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి భారత్ సంతాపం
- ఐదు రోజుల క్రితం ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడిలో ఖమేనీ మృతి
- ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి విదేశాంగ కార్యదర్శి

### పోటీకి దూరంగా
# బీఆర్ఎస్



- ఏకగ్రీవం కానున్న రాజ్యసభ
- అధికార కాంగ్రెస్ పార్టీ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి నామినేషన్లను దాఖలు
- ఢిల్లీ స్థాయిలో పలుకుబడి ఉన్న సింఘ్వీని మరోసారి ఎంపిక చేయడంతో పాటు, పార్టీ విధేయుడైన నరేందర్ రెడ్డికి అవకాశం ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి తన పట్టును నిరూపించుకున్నారు.
- అసెంబ్లీలో 7 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న ఎంఐఎం మద్దతు తెలపడంతో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం మరింత సులభమైంది
- రాజ్యసభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమ ఎమ్మెల్యేలకు జారీ చేసే విప్ చట్టపరంగా చెల్లదని గతంలో కోర్టు తీర్పు

**హైదరాబాద్**

తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం కానున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి గురువారం తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఢిల్లీ స్థాయిలో పలుకుబడి ఉన్న సింఘ్వీని మరోసారి ఎంపిక చేయడంతో పాటు, పార్టీ విధేయుడైన నరేందర్ రెడ్డికి అవకాశం ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి తన పట్టును నిరూపించుకున్నారు. ఈ ఎన్నికల్లో మజ్లి పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించింది. అసెంబ్లీలో 7 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న ఎంఐఎం మద్దతు తెలపడంతో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం మరింత - మిగతా3లో



### తెలంగాణలో భానుడి భగభగ
ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు

ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు

వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన

### భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు
- ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారు
- భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు
- అయినా మోదీ మౌనమే వహిస్తారా? : రాహుల్ గాంధీ



## ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు
ఒకట్రెండు రోజుల్లో పెద్ద సంఖ్యలో లొంగిపోనున్న సాయుధ మావోయిస్టులు

రాష్ట్ర చరిత్రలోనే అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం

100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలిసే అవకాశం



# బీహార్‌లో బీజేపీకా బాస్?

**పాట్నా:** బీహార్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోనున్నట్లు నితీష్ కుమార్ అధికారికంగా ప్రకటన చేశారు. తాను రాజ్యసభకు వెళ్తున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు. ఈ నేపథ్యంలో తదుపరి బీహార్ ముఖ్యమంత్రి ఎవరు? అనే చర్చ మొదలైంది. అయితే, బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న కారణంగా బీజేపీ నుంచి ముఖ్యమంత్రి స్థానం దక్కించుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియాలో ఇద్దరి పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. బీహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టవచ్చని తెలుస్తోంది. అలాగే, నిత్యానంద రాయ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. కాగా, అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఇక, సామ్రాట్ చౌదరి బీహార్ రాజకీయాల్లో అంతర్భాగంగా ఉన్నారు. పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పటి నుండి ప్రస్తుతం రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వరకు బీజేపీ నాయకుడిగా కీలక పదవులను నిర్వహించారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా రెండవసారి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సీఎం రేసు కోసం నిత్యానంద్ రాయ్ కూడా పోటీలో ఉన్నారు. రాయ్ ప్రస్తుతం హోంమంత్రిగా పనిచేస్తున్నారు. కేంద్రంలో పని చేయడానికి ముందు, రాయ్ బీహార్‌కు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. రాయ్ హాజీపూర్ నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. 2015లో రాయ్ పార్లమెంటరీ టికెట్ గెలుచుకుని ఉజియార్‌పూర్ నుండి ఎంపీగా పనిచేశారు. మరోవైపు.. నితీష్ కుమారుడు నిశాంత్ డిప్యూటీ సీఎం అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.



**నితీష్ కీలక వ్యాఖ్యలు..**

అంతకుముందు సీఎం నితీష్ కుమార్ ట్విట్టర? వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు.'గత రెండు దశాబ్దాలకు పైగా మీరు నాపై ఉంచిన విశ్వాసం, మద్దతు నిరంతరం కొనసాగుతోంది. అదే బలంతో మేము బీహార్ రాష్ట్రానికి, మీ అందరికీ సంపూర్ణ నిబద్ధతతో సేవ చేయగలిగాం. మీ విశ్వాసం, మద్దతు వల్లే బీహార్ ఈరోజు అభివృద్ధి మరియు గౌరవానికి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఇందుకు నేను గతంలో కూడా మీ అందరికీ పలుమార్లు కృతజ్ఞతలు తెలిపాను. నా పార్లమెంటరీ జీవితాన్ని ప్రారంభించినప్పటి నుంచే ఒక కోరిక నా మనసులో ఉంది. బీహార్ శాసన మండలి (విధాన మండల) రెండు సభలతో పాటు, పార్లమెంట్‌లోని రెండు సభల సభ్యుడిగా కూడా ఉండాలని ఆశించాను. ఆ క్రమంలో ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా మారాలని కోరుకుంటున్నాను. మీతో నా ఈ అనుబంధం భవిష్యత్తులో కూడా అలాగే కొనసాగుతుందని నేను పూర్తి నిజాయితీతో హామీ ఇస్తున్నాను. మీ అందరితో కలిసి అభివృద్ధి చెందిన బిహార్ నిర్మాణం అనే సంకల్పం అలాగే కొనసాగుతుంది. కొత్తగా ఏర్పడే ప్రభుత్వానికి నా పూర్తి సహకారం మరియు మార్గదర్శనం ఉంటుంది' అని ఆయన అధికారిక ప్రకటన చేశారు.

# శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, భద్రతా ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి, సంభాషణల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని, సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వత పరిష్కారమని అన్నారు. దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో గురువారం ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశలో ఉంది. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన వ్యవస్థ, సంభాషణ, రాజనీతిపై భారత్, ఫిన్లాండ్ నమ్మకం ఉంచుతున్నాయి" అని తెలిపారు.

**పరస్పర గౌరవం ద్వారా సమస్యలను!**

ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.

**సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని!**

అదే సమయంలో భారత్– ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలైజేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.



**గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలంటూ!**

వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్?లో బాంబూ నుంచి బయోఎథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.

**దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు**

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

**ఐరాసలో భారత్‌తు స్థానం అత్యంత అవసరం!**

ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.

**వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యంగా!**

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం చాలా కాలంగా సాగుతోందని, శాశ్వత శాంతి ఐక్యరాజ్యసమితి సూత్రాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే భారత్ యూరోపియన్ యూనియన్ సంబంధాలు మరింత బలోపేతం కావాలని, వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యమని తెలిపారు. ఫిన్లాండ్‌లో భారతీయుల సంఖ్య పెరుగుతుండటం రెండు దేశాల మధ్య ప్రజల సంబంధాలను బలోపేతం చేస్తోందని స్టబ్ చెప్పారు. ముఖ్యంగా హెల్సింకి, ఎస్పో ప్రాంతాల్లో వేలాది భారతీయులు నివసిస్తున్నారని వెల్లడించారు. ఇక స్టబ్ ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్‌లో పాల్గొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ మోదీ సరదాగా స్పందించారు. "మీలా ఉత్సాహవంతుడైన నాయకుడితో కలిసి ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే ట్రయాథ్లాన్‌ను భారత్––ఫిన్లాండ్ సంబంధాల్లో సాధిస్తాం" అని అన్నారు. ఏదేమైనా ప్రపంచంలో పెరుగుతున్న యుద్ధ వాతావరణంలో శాంతి, సంభాషణ, రాజనీతిని ప్రాధాన్యం ఇస్తూ భారత్ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించింది.

# భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు

పశ్చిమాసియా సైనిక ఘర్షణ చివరకు భారత్ పొరుగుదేశం దాకా చేరుకుందని, అయినా ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచేసినా మోదీ మాట్లాడకపోవడం సరికాదన్నారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ట్వీట్ చేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన దేశం తరఫున ధైర్యంగా నిలువగలిగే, మాట్లాడగలిగే నాయకుడు కావాలని రాహుల్ పేర్కొన్నారు. కానీ భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారని మండిపడ్డారు.

ఇరాన్ నౌకను అమెరికా ముంచేసిన అంశంపై ఇప్పటిదాకా భారత ప్రధాని ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న సైనిక ఘర్షణ వల్ల భారత్‌కు జరిగే ముడి చమురు సప్లైలకూ ముప్పు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారత్ వినియోగించే ముడి చమురులో 40 శాతానికిపైగా ఇరాన్‌కు చెందిన హోర్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంటుందని గుర్తుచేశారు. ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు విభాగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని రాహుల్ హెచ్చరించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచం అనిశ్చితిలో ఉందని, రాబోయేది కష్టకాలమని ఆయన వ్యాఖ్యానించారు.

**భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు**

భారత ప్రభుత్వం గతంలో ఎన్నడూ ఇంత పిరికిగా, భయంగా వ్యవహరించలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా ముంచేసిన ఘటనపై మాట్లాడేందుకూ ప్రధాని మోదీ సాహసించడం లేదని ఆయన మండిపడ్డారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా హత్య చేసిన ఘటనపై స్పందించని మోదీ, ఇరాన్ యుద్ధ నౌక ఘటనపై మాట్లాడకపోవడంలో పెద్ద విడ్డూరమేం లేదన్నారు. ఈమేరకు జైరామ్ రమేశ్ ఒక ట్వీట్ చేశారు. భారత నౌకాదళం మిలన్ సైనిక విన్యాసాలు తొలిసారిగా 1995లో జరిగాయని, 13వసారి ఈ కార్యక్రమాన్ని 2026 ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో నిర్వహించారని ఆయన చెప్పారు. ఈ విన్యాసాలను స్వయంగా భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికా, ఇరాన్ సహా 18 దేశాల యుద్ధనౌకలు పాల్గొన్నాయన్నారు. విశాఖపట్నం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్తున్న ఇరాన్ యుద్ధ నౌకను మార్చి 4న శ్రీలంక సమీపంలో అమెరికా ముంచేయడాన్ని జైరామ్ రమేశ్ ఖండించారు. దీనిపై ఇప్పటిదాకా భారత్ ఎలాంటి అధికారిక ప్రకటనను విడుదల చేయకపోవడం దారుణమన్నారు.



**'భారత్ ఆహ్వానించకపోతే ఇరాన్ నౌక వచ్చేదే కాదుట'**

భారత ప్రభుత్వం ఆహ్వానం మేరకే ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌక మిలన్ 2026 సైనిక విన్యాసాలకు వచ్చిందని మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి కన్వల్ సిబ్బల్ తెలిపారు. 'ఆ నౌకను అమెరికా అన్యాయంగా ముంచేసిన ఘటనపై స్పందించాల్సిన బాధ్యత భారత్‌పై ఉంటుంది. ఇలాంటి సున్నితమైన అంశాన్ని భారత్ విస్మరించడం సరికాదు. భారత్ ఆహ్వానించకుంటే, ఆ యుద్ధనౌక విశాఖపట్నానికి వచ్చేదే కాదు. మనమే ఆ నౌకకు ఆతిథ్యం ఇచ్చాం. సైనిక విన్యాసాల్లో పాల్గొనడానికి వచ్చినందుకు ఆ నౌకలోని ఇరాన్ సైనికులు ఆయుధాలు, ఆత్మరక్షణ సాధనాలను తీసుకొని రాలేదు. ఆ ఇరాన్ సైనికులు భారత రాష్ట్రపతి ఎదుట పరేడ్ కూడా చేశారు. విశాఖలో జరిగిన సైనిక విన్యాసాలకు రావడం లేదని చివరి నిమిషంలో అమెరికా ప్రకటించింది. ఈనేపథ్యంలో ఇరాన్ యుద్ధనౌక కదలికలపై ముందస్తు అవగాహనతోనే అమెరికా ఈ దాడి చేసి ఉండొచ్చు. భారత్ వైపు నుంచి ఆ నౌక వస్తోందనే విషయాన్ని కూడా మర్చిపోయి అమెరికా ఈ ఎటాక్ చేసింది. అమెరికా దాడితో భారత్‌కు రాజకీయ, సైనిక సంబంధాలు లేనే లేవు. మనదేశానికి అతిథులుగా వచ్చి తిరిగి వెళ్తున్న ఇరాన్ సైనికులు చనిపోయినందుకు కనీసం నివాళులు అర్పించాల్సిన నైతిక బాధ్యత భారత నేవీపై ఉంది' అని కన్వల్ సిబ్బల్ తెలిపారు.

## రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం నీతీశ్ కుమార్ నామినేషన్



బిహార్ సీఎంగా సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్ ఇక పెద్దల సభకు వెళ్లనున్నారు. ఈ మేరకు రాజ్యసభ అభ్యర్థిగా గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు ఎన్?డీఏ అభ్యర్థులు ఉపేంద్ర కుశ్వాహా, బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంతో త్వరలోనే నీతీశ్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు. త్వరలో బిహార్‌లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వానికి తన సహకారం ఉంటుందని నీతీశ్ కుమార్ అంతకుముందు ఎక్స్‌లో పోస్టు చేశారు. శాసనసభ, శాసనమండలితో పాటు పార్లమెంటు ఉభయ సభల్లోనూ సభ్యుడిగా ఉండాలనేది తన ఆకాంక్ష అని అందులో రాసుకొచ్చారు. అదేవిధంగా రెండు దశాబ్దాలుగా తనను నమ్మి మద్దతు తెలిపిన వారికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. వారి మద్దతు వల్లే త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రాజ్యసభ ఎంపీగా తన ప్రయాణాన్ని ప్రారంభించాలని, అయితే కొత్త బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా, బిహార్?తో తన బంధం కొనసాగుతోందని చెప్పారు. అదేవిధంగా భవిష్యత్తులోనూ బిహార్ అభివృద్ధికి కృషి చేస్తానని నీతీశ్ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

**అమిత్ షా హాజరు**

నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. తొలుత పట్నాకు చేరుకున్న ఆయన పార్టీ చీఫ్ నితిన్ నబీన్?ను కలిశారు. ఆ తర్వాత నీతీశ్? కుమార్? అధికారిక నివాసానికి వెళ్లి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలను అమిత్?షా ప్రశంసించారు. బిహార్ అభివృద్ధికి నీతీశ్? చేసిన కృషిని షా గుర్తుచేశారు. 2005 నుంచి ఇప్పటివరకు బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ చేసిన సేవలు రాష్ట్ర చరిత్రలో స్వర్ణ అధ్యాయంగా నిలుస్తాయని కొనియాడారు. అదేవిధంగా ప్రధాని మోదీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలు బిహార్ పురోగతికి నీతీశ్ గణనీయమైన కృషి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని రకాల పథకాలు రాష్ట్ర ప్రజలకు చేరేలా నీతీశ్ కుమార్ కృషి చేశారని తెలిపారు. అలాంటి వ్యక్తి రాజ్యసభ సభ్యుడిగా మళ్లీ దిల్లీకి తిరిగి రావడాన్ని ఎన్‌డీఏ తరఫున స్వాగతిస్తున్నామని అమిత్ షా పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా నీతీశ్ చేసిన సేవలు బిహార్ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని, అలాగే గౌరవిస్తారని షా పేర్కొన్నారు.

**కాంగ్రెస్, ఆర్‌జేడీ తీవ్ర విమర్శలు**

మరోవైపు, నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్?జేడీ నేత తేజస్వీ యాదవ్ బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ రాజకీయంగా నీతీశ్ కుమార్‌ను 'హైజాక్' చేసిందని ఆరోపించారు. నీతీశ్?ను సీఎం పదవి నుంచి తొలగించడానికి బీజేపీ సుముఖంగా ఉందని గతంలో చేసిన వాదనలను పునరుద్ఘాటించారు. ప్రస్తుతం అదే జరిగిందన్నారు.

"మేం ముందునుంచే చెప్పాం. నీతీశ్ ఆరు నెలలకంటే ఎక్కువ కాలం ఆ పదవిలో ఉండరని. అంతేకాదు, బీజేపీ ఎవరితో పొత్తు పెట్టుకున్న వారిని నాశనం చేసిన చరిత్ర ఉంది. ఓబీసీలు, దళితులు, గిరిజన వర్గాలకు అనుకూలంగా నిలిచే నాయకత్వాన్ని బీజేపీ కోరుకోవడం లేదు. ఏదేమైనా మేం చెప్పిందే ఇప్పుడు నిజమవుతోంది. నీతీశ్ కుమార్‌ను కేంద్ర రాజకీయాలకు పంపడం బిహార్ ప్రజల ఆశయాలకు విరుద్ధం" అని తేజస్వీ ఆరోపించారు.ల ఇదిలా ఉండగా, నీతీశ్ కుమార్? తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కర్క్షడా తీవ్రంగా స్పందించారు. "బిహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ చెప్పిందే ఇప్పుడు నిజమైంది. నీతీశ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు జరిగిన భారీ ద్రోహం" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్?లో రాసుకొచ్చారు.

## భారత్‌కు ఎలాంటి సమయంలోనైనా చమురు సరఫరా చేయడానికి మేం సిద్ధం

పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ రష్యా కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితులు నెలకొన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు సరఫరా చేసేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉన్నామని భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నేడు న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన అలిపోవ్.. చమురు సరఫరాదారులు ఎవరనేది నిర్ణయించుకోవాల్సింది భారత నాయకత్వమేని, అయితే రష్యా మాత్రం భారత్‌కు ఆయిల్ ఇచ్చేందుకు ఎప్పుడూ సానుకూలంగానే ఉంటుందని భరోసా ఇచ్చారు. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న ఘర్షణలపై స్పందిస్తూ, సమస్య ఏదైనా చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని అలిపోవ్ అభిప్రాయపడ్డారు. వీలైనంత త్వరగా ఈ ఘర్షణలకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే సమయంలో యుద్ధం ఇంకెంత కాలం కొనసాగుతుందని విలేకరులు ప్రశ్నించగా.. "ఆ విషయం నాకేం తెలుసు? ఈ ప్రశ్నకు సమాధానం నాకంటే అమెరికాకే బాగా తెలుసు" అని ఆయన వ్యంగ్యంగా బదులిచ్చారు. మరోవైపు, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సాయుధ దాడులను రష్యా తీవ్రంగా ఖండించింది. పరిస్థితిని తిరిగి రాజకీయ, దౌత్యపరమైన పరిష్కార మార్గంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. ఈ మేరకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్, ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో శనివారం ఫోన్లో మాట్లాడారు. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన శాంతియుత చర్చలకు విఘాతం కలిగించేలా అమెరికా, ఇజ్రాయెల్ వ్యవహరించాయని, వారి దుందుడుకు చర్యలను అడ్డుకునేందుకు ఇరాన్ నాయకత్వం తీసుకుంటున్న చర్యలను అరాఘ్చి వివరించారు. ఈ అంశంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశాన్ని అత్యవసరంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన రష్యా విదేశాంగ మంత్రి లావ్‌రోవ్.. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు అంతర్జాతీయ చట్టాల సూత్రాలకు, నిబంధనలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వానికి ఇవి తీవ్ర ముప్పు అని, పర్యవసానాలను పూర్తిగా విస్మరించి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇరాన్‌పై దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పరస్పర గౌరవం, అంతర్జాతీయ చట్టాల ఆధారంగా శాంతియుత పరిష్కారాల కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వేదికగా కృషి చేసేందుకు రష్యా సిద్ధంగా ఉందని లావ్‌రోవ్ హామీ ఇచ్చారు. ఇటీవల ఇరాన్ క్షిపణి సామర్థ్యాలను, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేయడంతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో సహా పలువురు అగ్రనాయకులు మరణించడంతో పరిస్థితి మరింత దిగజారింది. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా డ్రోన్, క్షిపణి దాడులతో అమెరికా స్థావరాలు, మిత్రపక్షాల బలగాలపై విరుచుకుపడుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యా రాయబారి చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# అసోంలో డోనర్ ప్రాజెక్టుల పురోగతి భేష్

-మొదటిపేజీ తరువాయి

నేడు అసోంలోని దిమాహోసావో జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటించనున్న బండి సంజయ్. అస్సోం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రాయోజిత సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు వేగవంతంగా కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో గత ఐదేళ్లలో అస్సోంలో తీవ్రవాద ప్రాబల్యం పూర్తిగా తగ్గిందని, దాదాపు 10 వేల మంది ఉల్ఫా తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసిపోయారని చెప్పారు. లొంగిపోయిన వారికి అందిస్తున్న సహాయ పునరావాస కారక్రమాలపై పోలీసులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు, పెట్టుబడుల వివరాలపైనా కేంద్ర మంత్రి ఆరా తీశారు. గత ఐదేళ్లలో ఒక్క చిన్న ఫిర్యాదు కూడా లేకుండా ఏకంగా 1 లక్షా 51 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అజయ్ తివారీ వెల్లడించారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, ఇప్పటి వరకు దాదాపు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగిందన్నారు. ఒక్క సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటుతోనే 27 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు వచ్చాయన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏటా వృద్ధి రేటు పెరుగుతోందని, అదే సమయంలో క్రైం రేటు తగ్గుతోందని, కేంద్రం నూతనంగా అమలు చేస్తున్న క్రిమినల్ చట్టాల అమలులతోనూ ముందంజలో ఉన్నట్లు వివరించారు.



మైనింగ్ రంగంలో చేపట్టిన సంస్కరణలతో దేశంలో అసోం నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ సిబ్బంది పనితీరులోనూ ఎంతో మార్పు వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలవల్లే అస్సోం రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాల్లో గణనీయమైన పురోగతి కన్పిస్తోందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు అస్సాం రాష్ట్ర రాజధానిలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర అతిథి గ్రుహంలో సమిక్ష నిర్వహించారు రాష్ట్రంలోని దిమా హసావో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. తొలుత అసోంలో కేంద్ర నిధులతో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై రెండు గంటలకుపైగా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అజయ్ తివారీ, డీజీపీ హర్మీత్ సింగ్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ సందార్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులను ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేటాయించడంతోపాటు ఆయా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండటంతో ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రజల జీవన ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని తెలిపారు. ముఖ్యంగా హోం, ఆరోగ్యం, వ్యవసాయం, రోడ్లు మరియు తాగునీటి రంగాల్లో అస్సాం రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. విద్య, పోషణ అభియాన్ నిధులు, వృత్తి విద్యలో అసెస్‌మెంట్ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం గౌహాతిలోని ప్రసిద్ధ శక్తి పీఠమైన కామాఖ్య దేవి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకుని ఆలయ పండితుల ఆశీర్వచనం అందుకున్నారు. కాగా బండి సంజయ్ శుక్రవారం గౌహాతి నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి దిమా హసావో జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు తీరు తెన్నులను ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు.

# ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు

సాయుధ మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఒకట్రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు లొంగిపోనున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇది అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం. 100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలవనుండగా వారిలో పీఎల్?జీఏ కేడర్‌తో పాటు అగ్రనేతల అంగరక్షకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.దాదాపు వంద మందికి పైగా సాయుధులు పోలీసులు సమక్షంలో జనజీవన స్రవంతిలో కలవడంతో పాటు 60కి పైగా ఆయుధాలను అప్పగించనున్నట్లు సమాచారం. 2002లో ఉమ్మడి రాష్ట్రంలో జనశక్తి కరీంనగర్ జిల్లా కార్యదర్శి రణధీర్ నేతృత్వంలో 46 మంది నక్సలైట్లు లొంగిపోవడమే ఇప్పటివరకు ఉన్న రికార్డు. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయినా వారంతా మిలిటెంట్లు, సానుభూతిపరులు మాత్రమే ప్రస్తుతం లొంగిపోనున్నది. మావోయిస్టు పార్టీలో కీలకమైన మిలిటరీ శిక్షణ పొందిన పీఎల్?జీఏ కేడరే కావడంతో ప్రాధాన్యం సంతరించుకొంది.



ఇటీవలే మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీతో పాటు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్, నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్నల లొంగుబాటు ద్వారా మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో పట్టు నిరూపించుకున్న తెలంగాణ పోలీసులు తాజాగా జరగనున్న లొంగుబాటుతో తమదైన ముద్రను సొంతం చేసుకోనున్నారు. లొంగిపోనున్న సాయుధ మావోయిస్టుల్లో పై నలుగురు అగ్రనేతలకు అంగరక్షకులుగా వ్యవహరించిన సాయుధులతో పాటు కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కేడర్ ఉన్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్ర కమిటీ సౌత్‌బస్తర్ కమిటీలకు నేతృత్వం వహించిన వారూ ఉన్నారు. వీరిలో సింహభాగం చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారే ఉన్నారు.

ఆపరేషన్ కగార్ ఉద్ధృతమైన నేపథ్యంలో 2024 ఆగస్టులో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు గణపతి, బస్వరాజ్, దేవీ సహా అందుబాటులో ఉన్న కేంద్రకమిటీ సభ్యులు సమావేశమై కీలక తీర్మానం చేసుకున్నారు. చత్తీస్‌గఢ్ అడవుల్లో ఉన్న మావోయిస్టు కేడర్ అర్బన్ షెల్టర్లకు వెళ్లి తలదాచుకోవాలని నిర్ణయించుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధించిన 2026 మార్చి 31 డెడ్లైన్ గడువు ముగిసిన తర్వాత దండకారణ్యానికి తిరిగి వచ్చి తదుపరి కార్యాచరణపై సమీక్షించుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు మావోయిస్టులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి తలదాచుకున్నారు. అనంతర పరిణామాల్లో అక్కడి పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.

మరోవైపు తెలంగాణాలోని ములుగు, ఆసిఫాబాద్ అడవుల్లోనూ పలువురు మావోయిస్టులు రోజుల తరబడి మకాం వేశారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం ఆసిఫాబాద్ అడవుల్లో 20మందికి పైగా మావోయిస్టుల కదలికలు గుర్తించిన నిఘావర్గాలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. గ్రేహౌండ్స్ దళాలతో కలిసి కూంబింగ్ చేసిన క్రమంలో.. మావోయిస్టుల ఆచూకీ లభించడంతో గంటలపాటు సంప్రదింపులు జరిపిన అనంతరం వారిని లొంగిపోయేలా చేశారు. తాజాగా వారి లొంగుబాటు చూపించనున్నట్లు తెలిసింది.

జనజీవన స్రవంతిలో 591 మంది మావోయిస్టులు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఈమధ్య అజ్ఞాతాన్ని వీడి బయటకు వచ్చిన మావోయిస్టు నాయకుల విషయం కూడా చర్చకు వచ్చింది. మిగిలిన మావోయిస్టు నాయకుల లొంగుబాటు, వారి పునరావాసం సంబంధించిన విషయాలను సీఎం ఈ సమావేశంలో వివరించారు. రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో గణనీయమైన మార్పులు వచ్చాయని మొత్తం 591 మంది మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలో ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కాలంలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా సాధారణ జీవితం గడిపేందుకు ముందుకు రావడం శుభపరిణామమని, వీరందరికీ ప్రభుత్వం తరపున కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం అందించే మద్దతు గురించి కూడా చర్చించారు.

## తెలంగాణలో భానుడి భగభగ...

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

## ప్రాణం మీదకు వస్తున్న అల్లం వెల్లుల్లి పేస్ట్...

**హైదరాబాద్ :** హైదరాబాద్?లో పెద్ద మొత్తంలో కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. ఇది ఆరోగ్యానికి ఎంతో ప్రమాదామని చెప్తున్నారు. కల్తీ వెల్లుల్లి-అల్లం పేస్ట్ ఎక్కువగా తింటే హానికరమైన ప్రభావాలు ఉంటాయని అంటున్నారు. అయితే దీని గురించి సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతుంది. దీనిని ఎక్కువగా తింటే.. అవయవాలు కుళ్లిపోతాయంటూ చెప్తున్నారు. మరి దీనిలో వాస్తవమెంతో చూసేద్దాం. హైదరాబాద్?లో తాజాగా నాలుగు వేల కిలోగ్రాముల కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. నివేదికల ప్రకారం హైదరాబాద్ పోలీసులు ఎంఎస్ మక్త రైల్వే గేట్ సమీపంలో ఆకస్మిక దాడి నిర్వహించి.. ఒక కంటైనర్‌లో అపరిశుభ్రంగా నిల్వ చేసిన అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను కనుగొన్నారు. ఈ కేసుకు సంబంధించి 21 ఏళ్ల వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. ఈ కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ మీ ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో.. దాని వల్ల ఏ అవయవాలు ఎక్కువగా ప్రభావితమవుతాయో చూసేద్దాం.వంటగదిలో రోజూ ఉపయోగించే అల్లం-వెల్లుల్లి పేస్ట్ కల్తీ అయితే.. అది తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాన్ని కలిగిస్తుంది. చెన్నైలోని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో నమోదైన డైటీషియన్ దీపలక్ష్మి ప్రకారం.. ఈ పేస్ట్ పరిమాణాన్ని పెంచడానికి పిండి లేదా కార్న్‌ఫ్లోర్‌ను కలుపుతారు. దానిని తాజాగా కనిపించేలా చేయడానికి, ఎక్కువసేపు ఉంచడానికి కృత్రిమ రంగులు, సంరక్షణకారులు కూడా కలుపుతారు. కొన్ని సందర్భాల్లో పాత లేదా చెడిపోయిన అల్లం, వెల్లుల్లిని కూడా ఉపయోగిస్తారు.జూలై 2025లో ఇలాంటిదే ఒక కేసు నమోదైంది. అక్కడ ఆహార భద్రతా అధికారులు కొన్ని ఫుడ్స్?లో టైటానియం డయాక్సైడ్, మోనోసిట్రేట్ వంటి హానికరమైన కెమికల్స్ గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం.. ఆహార ఉత్పత్తిలో ఇటువంటి పదార్థాల వాడకం నిషేధం.

## తమ్మినేని అభిశంసన...
## రాజకీయ పార్టీలో చర్చలు

**హైదరాబాద్:** సీపీఎం సీనియర్ నాయకుడు, తెలంగాణ మాజీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను పార్టీ కేంద్ర కమిటీ అభిశంసించడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం పోరాడిన ఒక కీలక నేతపై ఇటువంటి క్రమశిక్షణ చర్య తీసుకోవడం వెనుక అనేక బలమైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది.కమ్యూనిస్టు పార్టీ రాజ్యాంగం ప్రకారం అభిశంసన అనేది ఒక తీవ్రమైన క్రమశిక్షణ చర్య. పార్టీ నిబంధనలను ఉల్లంఘించినా లేదా పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే పనులు చేసినా ఈ చర్య తీసుకుంటారు. ఇది బహిష్కరణ లేదా సస్పెన్షన్ కంటే తక్కువ స్థాయిదైనప్పటికీ, ఒక నాయకుడి రాజకీయ జీవితంలో ఇది ఒక మచ్చగా పరిగణిస్తారు. తప్పును అధికారికంగా ఎత్తిచూపుతూ, భవిష్యత్తులో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడమే దీని ఉద్దేశం.తమ్మినేని వీరభద్రంపై కేంద్ర కమిటీ ప్రధానంగా రాజకీయ వ్యూహకర్తగా విఫలమయ్యారనే ఆరోపణలు చేసింది. రాష్ట్ర కార్యదర్శిగా ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు పార్టీ అస్తిత్వానికే ముప్పు తెచ్చాయని హైకమాండ్ భావించింది. ముఖ్యంగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ప్రయోగం ఘోరంగా విఫలమవ్వడం, దాని వల్ల పార్టీకి రావాల్సిన ఓట్లు కూడా చీలిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కొత్త రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక సమయంలో తమ్మినేని తన వర్గానికి అనుకూలంగా లాబీయింగ్‌కు పాల్పడ్డారని, తెరవెనుక మంత్రాంగాలు నడిపారని పార్టీ గుర్తించింది. ఇది సీపీఎం పద్ధతులకు విరుద్ధమని కేంద్ర కమిటీ స్పష్టం చేసింది. తనపై వచ్చిన ఆరోపణలకు తమ్మినేని ఇచ్చిన వివరణలో ఎక్కడా ఆత్మవిమర్శ కనిపించలేదని, చేసిన తప్పులను సమర్థించుకోవడానికే ప్రయత్నించారని పార్టీ అధిష్ఠానం అసంతృప్తి వ్యక్తం చేసింది.తమ్మినేని నాయకుడిగా ఉన్నప్పుడు తీవ్రమైన నిర్మాణ అనైక్యత చోటు చోటు చేసుకుందని.. ముఠా తత్వం ఏర్పడిందని.. ప్రమాణాల ఉల్లంఘన కొనసాగుతోందని.. అస్తిత్వవాద రాజకీయాల ప్రభావం నడుస్తుందని.. తప్పుడు రాజకీయ దృక్పథం.. ఫెడరల్ ధోరణులు.. పార్టీ విలువలు తగ్గిపోవడం ఇటువంటివి చోటు చేసుకుంటున్నట్టు అభిశంసన లేఖ లో కేంద్ర కమిటీ ప్రస్తావించినట్టు తెలుస్తోంది..కేంద్ర కమిటీకి తమ్మినేని వీరభద్రం.. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఉన్న స్కైలాబ్ బాబు.. ప్రసాద్ ఇచ్చిన వివరణలు సరిగా లేవని పార్టీ కేంద్ర నాయకత్వం ఇప్పటికే పేర్కొంది. అందులో కనీసమైన ఆత్మ విమర్శ కూడా లేదని స్పష్టం చేసింది. కేంద్ర కమిటీ నిర్మాణానికి తగిన విధంగా ప్రవర్తించడంలో విఫలమైన తమ్మినేని వీరభద్రం.. స్కైలాబ్ బాబు.. ప్రసాద్ పై కేంద్ర కమిటీ చర్యలు తీసుకుందని.. వారి ముగ్గురిని కూడా అభిశంసించిందని సమాచారం.తమ్మినేని వీరభద్రాన్ని కేవలం రాష్ట్ర సెక్రటేరియట్.. కమిటీ సమావేశాలలో పరిశీలకుడిగా మాత్రమే నడుచుకోవాలని.. రాష్ట్ర సెక్రటేరియట్ నాయకత్వంలో పనిచేయాలని కేంద్ర కమిటీ సూచించినట్టు సమాచారం.

## సస్పెన్స్‌కు తెర

-మొదటిపేజీ తరువాయి



కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ కసరత్తు చేసింది. భారీ సంఖ్యలో ఆశావహులు రంగంలోకి దిగడంతో వారి వివరాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీకి నివేదించారు. ఆశావహుల రాజకీయ ప్రస్థానం, పార్టీ పట్ల విధేయత చేసిన సేవలు, సామాజిక సమీకరణ తదితర అంశాలను అధిష్ఠానానికి ఇచ్చిన నివేదికలో పొందుపరచినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం 16 మంది వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు రాజ్యసభ స్థానాల కోసం ప్రయత్నించారు. రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన సీనియర్ నేతలు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సీనియర్ నాయకుడు వి.హనుమంతు రావు, మాజీ మంత్రి చిన్నారెడ్డి వంటి నేతలు నేరుగా అధిష్ఠానాన్ని కలిసి తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే చివరికి అధిష్ఠానం నిర్ణయంలో రెండు ప్రధాన ప్రమాణాలు ప్రాధాన్యతలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. జాతీయ, రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందుకెళ్లినట్లు సమాచారం.

### దాదాపు అరగంటపాటు చర్చలు

జాతీయ స్థాయిలో పార్లమెంటులో బలమైన వాదనలు వినిపించే నేత అవసరమని భావించిన అధిష్ఠానం ఏఐసీసీ కోటా కింద అభిషేక్ మను సింఘ్వీని తిరిగి రాజ్యసభకు పంపాలని నిర్ణయించింది. న్యాయవాది, రాజ్యాంగ నిపుణుడిగా ఆయనకు ఉన్న అనుభవం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక రెండో స్థానాన్ని రాష్ట్ర నాయకత్వానికి వదిలేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయాన్ని తెలుసుకుని తుది నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల రెండో తేదీన వికారాబాద్ పర్యటనకు వచ్చిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్?లతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దాదాపు అరగంటపాటు చర్చలు జరిపారు. అప్పుడే అభ్యర్థుల మెరిట్ అంశం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. ఆ చర్చల్లో వేం నరేంద్ర రెడ్డి పేరు బలంగా వినిపించింది. తరువాత నిన్న మరోసారి ఫోన్ ద్వారా రాష్ట్ర ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లతో కేసీ వేణుగోపాల్ అభిప్రాయాలు సేకరించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వేం నరేంద్ర రెడ్డి అభ్యర్థిత్వంపై ఎలాంటి అభ్యంతరాలు లేవని స్పష్టత వచ్చిన తర్వాతే తుది నిర్ణయం తీసుకున్నారు.

### ఆయన పాత్ర వెలకట్టలేనిదని

సీఎం రేవంత్ రెడ్డితో కలిసి 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరిన వేం నరేంద్ర రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర రాజకీయాల్లో కీలక స్థానాన్ని సంపాదించుకున్నారు. పార్లమెంటు ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నిక జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సమయంలో తెర వెనుక వ్యూహరచనలో ఆయన పాత్ర వెలకట్టలేనిదని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. అంతేకాదు ప్రభుత్వం, పార్టీ మధ్య అనుసంధాన కర్తగా కూడా కీలకంగా వ్యవహరించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వివాదాస్పద అంశాల్లో సైతం జోక్యం చేసుకుని సమన్వయం చేస్తూ ముందుకు వెళ్లగల నాయకుడిగా ఆయనకు ఉన్న ఇమేజ్ కూడా అధిష్ఠానం దృష్టిలో ఉన్నట్లు సమాచారం. ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని జాతీయ స్థాయిలో సింఘ్వీ, రాష్ట్ర స్థాయిలో వేం నరేంద్ర రెడ్డిని ఎంపిక చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి.

"రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు. అవకాశం కల్పించిన అధిష్ఠానం పెద్దలందరికీ కృతజ్ఞతలు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో రాజ్యసభలో పోరాడతా."- వేం నరేందర్‌రెడ్డి, రాజ్యసభ అభ్యర్థి

"రాష్ట్ర నేతలు ఇప్పటివరకు నాకు ఇచ్చిన సహకారం భవిష్యత్తులో కూడా ఇస్తారని ఆశిస్తున్నా. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేశాను. ఖర్గే, రాహుల్, సోనియా, కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు. తెలంగాణ తరపున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నా. రాష్ట్ర ప్రయోజనాల కోసం నావంతు కృషి చేస్తా." - అభిషేక్ సింఘ్వీ, రాజ్యసభ అభ్యర్థి

## పోటీకి దూరంగా బీఆర్ఎస్

-మొదటిపేజీ తరువాయి

సులభమైంది. గతంలో బీఆర్ఎస్‌తో స్నేహంగా ఉన్న మజ్లిస్, ఇప్పుడు మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపింది. అయితే అధికారంలో ఉన్న పార్టీతో మజ్లిస్ ఎప్పుడూ అవగాహన కుదుర్చుకుంటుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఈ ఎన్నికల బరి నుంచి తప్పుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తొలుత అభ్యర్థిని పోటీకి దించుతామని ప్రచారం జరిగినప్పటికీ, చివర నిమిషంలో వెనక్కి తగ్గింది. అసెంబ్లీలో తమకు ఉన్న ఎమ్మెల్యేల బలం సరిపోదని నిర్ణయించుకున్నారు. బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పుకోవడంతో ప్రస్తుతం బరిలో ఉన్న ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఓ ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసినా.. పది మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో తిరస్కరించనున్నారు.

బీఆర్ఎస్ పార్టీ పోటీకి పెట్టి ఫిరాయించిన ఎమ్మెల్యేలకు విప్ జారీ చేస్తారన్నప్రచారం జరిగింది. అయితే రాజ్యసభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమ ఎమ్మెల్యేలకు జారీ చేసే విప్ చట్టపరంగా చెల్లదని గతంలో కోర్టు తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, రాజ్యసభ ఎన్నికలు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం పరిధిలోకి రావు. అంటే, ఒక ఎమ్మెల్యే తన పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా ఓటు వేసినా , ఆ కారణంతో ఆయనపై అనర్హత వేటు వేయడం సాధ్యం కాదు. అయితే, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సదరు ఎమ్మెల్యేపై పార్టీ పరంగా క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారం మాత్రం రాజకీయ పార్టీలకు ఉంటుంది. రాజ్యసభ ఎన్నికలు ఓపెన్ బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయి కాబట్టి, ఎమ్మెల్యే ఎవరికి ఓటు వేశారో పార్టీ ఏజెంట్‌కు చూపించాల్సి ఉంటుంది, కానీ విప్ ఉల్లంఘన పేరుతో పదవిని తొలగించే అవకాశం ఉండదు. పంతం నెగ్గించుకున్న రేవంత్

తెలంగాణ రాజ్యసభ ఎన్నికల అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠకు తెరదించుతూ కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డి పేర్లను ఖరారు చేసింది.

సింఘ్వీకి మరో ఛాన్స్: జాతీయ స్థాయిలో పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, బలమైన గొంతుకగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ సేవలను గుర్తించి పార్టీ ఆయనకు మరో అవకాశం ఇచ్చింది. గతంలో ఉప ఎన్నిక ద్వారా ఎన్నికైన ఆయన పదవీకాలం ముగియనుండటంతో, రాష్ట్ర నాయకత్వం కూడా సింఘ్వీ అభ్యర్థిత్వానికే మొగ్గు చూపింది. దాంతో కాంగ్రెస్ అధిష్టానం సింఘ్వీ పేరును గురువారం ప్రకటించింది.

వేం నరేందర్ రెడ్డికి లక్కీ ఛాన్స్: సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయ సలహాదారుగా, కష్టకాలంలో తోడున్న వ్యక్తిగా వేం నరేందర్ రెడ్డికి ఈ అవకాశం దక్కింది. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి తన పంతం నెగ్గించుకున్నారు. వీహెచ్, చిన్నారెడ్డి, వంశీచంద్ రెడ్డి లాంటి కొందరు నేతలు రేసులో ఉన్నప్పటికీ రెడ్డి సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టడంతో అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది. తొలుత జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు పరిశీలనలోకి వచ్చినా, ఆయన ఆసక్తి చూపకపోవడంతో వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించారు.

పార్టీ జాతీయ అవసరాలు, తెలంగాణ స్థానిక సమీకరణలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ అధిష్టానం 5 రాష్ట్రాల నుంచి ఆరుగురు అభ్యర్థుల జాబితా మార్చి 5న ఉదయం ప్రకటించింది. తెలంగాణ అసెంబ్లీలో ఉన్న మెజారిటీ దృష్ట్యా ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. దీంతో పెద్దల సభలో తెలంగాణ కాంగ్రెస్ ప్రాతినిధ్యం మరింత బలపడనుంది.

## సంపాదకీయం

# ఎర్ర జెండా నీడలో అవిశ్రాంత పోరాటం


భారతదేశ రాజకీయ చరిత్రలో సాయుధ ఉద్యమం ఒక విభిన్న అధ్యాయంగా నిలిచింది. ఆ అధ్యాయానికి ప్రతీకగా మారిన పేరు ముప్పాళ లక్ష్మణ్ రావు, "గణపతి"గా ప్రసిద్ధి పొందిన వ్యక్తి. ఇటీవల వెలువడుతున్న లొంగుబాటు వార్తల నేపథ్యంలో ఆయన జీవితం, ఉద్యమ ప్రయాణం, దేశ రాజకీయ?సామాజిక పరిణామాలపై వాటి ప్రభావం మళ్లీ చర్చకు వచ్చింది. ఒక వ్యక్తి నిర్ణయం వెనుక దాగి ఉన్న దశాబ్దాల చరిత్రను, పూర్వాపరాలను, గణాంకాలను సమగ్రంగా పరిశీలించడం అవసరం. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరి గ్రామంలో రైతుల తిరుగుబాటు భారత రాజకీయ దిశను ప్రభావితం చేసింది. భూస్వామ్య వ్యతిరేక పోరాటంగా ప్రారంభమైన ఆ ఉద్యమం "నక్సల్బరి" పేరుతో దేశవ్యాప్తంగా విస్తరించింది. విద్యార్థి యువత, సామాజిక అసమానతలపై ఆవేదన కలిగిన వర్గాలు ఈ సిద్ధాంతానికి ఆకర్షితులయ్యాయి. గ్రామీణ భారతంలో భూమి పంపిణీ, కూలీల హక్కులు, గిరిజనుల జీవనాధారాల పరిరక్షణ వంటి అంశాలు ఆ ఉద్యమానికి మూల సూత్రాలుగా నిలిచాయి.ఆ ప్రభావంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుత జగిత్యాల జిల్లా లోని మండల కేంద్రం అయిన బీర్ పూర్ గ్రామానికి చెందిన ముప్పాళ లక్ష్మణ్ రావు యువకుడిగా వామపక్ష భావజాలం వైపు మళ్లాడు. 1970లలో ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించిన సాయుధ గుంపుల్లో చేరి, తరువాత పీపుల్స్ వార్ గ్రూప్ లో ప్రముఖ పాత్ర పోషించాడు. కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో ఏర్పడిన ఈ సంస్థ తెలంగాణ?ఆంధ్ర అటవీ ప్రాంతాల్లో గెరిల్లా యుద్ధ వ్యూహాలతో కార్యకలాపాలు సాగించింది. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ నిర్మాణం, గిరిజన యువతను ఆకర్షించడం, భూస్వామ్య వ్యతిరేక ప్రచారం వంటి కార్యక్రమాల్లో గణపతి సక్రియంగా పాల్గొన్నాడు. 2004లో పీపుల్స్ వార్ గ్రూప్ మరియు మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ విలీనమై కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) గా మారడం ఎడమచేయి అతివాద చరిత్రలో కీలక మలుపు. ఈ విలీనంతో దేశవ్యాప్తంగా ఉన్న విభిన్న గుంపులు ఒకే కేంద్రీయ నాయకత్వం కిందకి వచ్చాయి. ఆ సమయంలో గణపతి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి ఉద్యమానికి వ్యూహాత్మక దిశనిచ్చాడు. దండకారణ్య అటవీ ప్రాంతం కార్యకలాపాల కేంద్రంగా మారింది. 2004-2014 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా మావోయిస్టు కార్యకలాపాలు గణనీయంగా పెరిగాయి. అధికార గణాంకాల ప్రకారం ఈ దశాబ్దంలో సుమారు 14,800కు పైగా హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి; 6,000కు పైగా ప్రాణనష్టం సంభవించింది. భద్రతా దళాలు, మావోయిస్టులు, సాధారణ పౌరులు మూడు వర్గాలూ ఈ ఘర్షణల్లో బలయ్యారు. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో దాడులు తీవ్రరూపం దాల్చాయి. 2009లో కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ గ్రీన్ హంట్" పేరుతో విస్తృత భద్రతా చర్యలు ప్రారంభించింది. అటవీ ప్రాంతాల్లో సైనిక శక్తిని పెంచడం, ప్రత్యేక బలగాలను నియమించడం, ఇంటెలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి చర్యలు తీసుకుంది. ఈ చర్యల ఫలితంగా 2014 తరువాత హింసాత్మక ఘటనలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. 2014- 2024 మధ్యకాలంలో ఘటనలు సుమారు 7,100కు తగ్గి, మరణాల సంఖ్య 1,800కు చేరినట్లు కేంద్ర సమాచారం సూచిస్తుంది. ఒకప్పుడు 126 జిల్లాలను ప్రభావితం చేసిన ఎడమచేయి అతివాదం ప్రస్తుతం సుమారు 10-12 జిల్లాలకు మాత్రమే పరిమితమైందని అధికార నివేదికలు చెబుతున్నాయి. 2024లో సుమారు 475 మంది మావోయిస్టులు లొంగిపోగా, 2025లో ఈ సంఖ్య వెయ్యి దాటిందని భద్రతా వర్గాలు ప్రకటించాయి. ఇదే కాలంలో భద్రతా దళాల చర్యల్లో వందలాది మావోయిస్టు కాడర్లు మరణించినట్లు కూడా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిణామాల్లో గణపతి వ్యక్తిగత పరిస్థితులు కూడా కీలకమయ్యాయి. ఆరోగ్య సమస్యలు, వయోభారం కారణంగా 2018 ప్రాంతంలో ఆయన ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుండి తప్పుకోవడం జరిగింది. నాయకత్వ మార్పులు, అంతర్గత విభేదాలు, సాంకేతిక నిఘా వ్యవస్థల పెరుగుదల ఇవి ఉద్యమ సామర్థ్యాన్ని దెబ్బతీశాయి. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, విద్యా సదుపాయాలు, మొబైల్ కనెక్టివిటీ విస్తరించడం వల్ల భూగర్భ కార్యకలాపాలు కష్టతర మయ్యాయి. ఇటీవల వెలువడుతున్న లొంగుబాటు వార్తలు ఈ క్రమంలో ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గణపతి స్వచ్ఛందంగా లొంగుతారా లేక ఇప్పటికే గోప్యంగా చర్చలు జరిగాయా అన్నది స్పష్టత పొందాల్సి ఉంది. అయితే ఒక విషయం మాత్రం స్పష్టం ఒక దశాబ్దాలపాటు అత్యంత వాంఛనీయుడిగా ప్రకటించ బడిన నాయకుడు లొంగితే, అది ఉద్యమ చరిత్రలో సంకేతాత్మక మలుపు అవుతుంది.ఇది కేవలం ఒక వ్యక్తి మార్పు కాదు; ఒక సిద్ధాంత సాయుధ ప్రయాణానికి సంబంధించిన చారిత్రక దశ. అయితే దీనిని పూర్తిస్థాయి ముగింపుగా చూడటం సరికాదు. ఎందుకంటే సామాజిక అసమానతలు, భూహక్కుల సమస్యలు, గిరిజనుల జీవనోపాధి సంక్షోభం వంటి మూల కారణాలు ఇంకా పూర్తిగా పరిష్కరించ బడలేదు. కేవలం భద్రతా చర్యలతో ఉద్యమం తగ్గినా, శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర అభివృద్ధి విధానాలు, పారదర్శక పాలన, స్థానిక ప్రజల భాగస్వామ్యం అవసరం.గణపతి జీవితం విరుద్ధాల సమాహారం. ఒకవైపు సిద్ధాంతవేత్తగా రచనలు చేసిన వ్యక్తి; మరోవైపు హింసాత్మక పోరాటాలకు నాయకత్వం వహించిన వ్యక్తి. ఒకవైపు గిరిజన హక్కుల పరిరక్షణ నినాదాలు; మరోవైపు నిరపరాధుల ప్రాణనష్టం. ఈ విరుద్ధాలను అర్థం చేసుకోకుండా ఆయన ఉద్యమ రీతిని పూర్తిగా అర్థం చేసుకోవడం సాధ్యం కాదు.లొంగుబాటు జరిగితే చట్టపరమైన ప్రక్రియలు, విచారణలు, బాధితులకు న్యాయం వంటి అంశాలు ముందుకు వస్తాయి. అదే సమయంలో ఆయన అనుభవాలు ఉద్యమ అంతర్గత గమనాన్ని వెలుగులోకి తెచ్చే అవకాశమూ ఉంటుంది. చరిత్రలో అనేక సాయుధ ఉద్యమాలు కాలక్రమేణా రాజకీయ ప్రధాన ప్రవాహంలో కలిసి పోయాయి. కొన్ని క్షీణించాయి. గణపతి పరిణామం కూడా ఆ దిశగా ఒక సూచన కావచ్చు.మొత్తంగా చూస్తే, ముప్పాళ లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి ప్రయాణం భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఒక సవాలు, ఒక పాఠం. సాయుధ మార్గం, ప్రజాస్వామ్య మార్గం మధ్య ఉన్న విభేదం, అభివృద్ధి భద్రతా సమతుల్యత, సామాజిక న్యాయం సాధన?ఇవి గణపతి ప్రయాణంలో అంతర్లీనంగా ఉన్నాయి. లొంగుబాటు సందర్భం దేశానికి ఒక ఆత్మపరిశీలన క్షణం. సమగ్ర అభివృద్ధి, న్యాయ సమ్మత పాలన, ప్రజల విశ్వాసం ఈ మూడు స్తంభాలపై దృష్టి కేంద్రీకరించినప్పుడే ఇలాంటి ఉద్యమాల అవసరం శాశ్వతంగా తగ్గుతుంది. గణపతి ఉద్యమ జీవితం ఆ దిశగా ఒక చరిత్ర బోధ.

# ఆధునిక సాంకేతికతతో దంత వైద్య రంగ పరిణామం

ప్రతి సంవత్సరం మార్చి 6న దేశ వ్యాప్తంగా జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించడం ఒక ఆచారంగా మాత్రమే కాక, ఆరోగ్య సంస్కృతికి చెందిన ఒక సజీవ చైతన్యంగా పరిణమించింది. మనిషి శరీర నిర్మాణంలో దంతాలు కేవలం ఆహారం నమిలే సాధనాలుగా మాత్రమే కాకుండా, శరీర సమగ్ర ఆరోగ్యానికి ప్రతిబింబాలుగా, వ్యక్తిత్వ ఆత్మ విశ్వాసానికి ఆధార స్తంభాలుగా నిలుస్తాయి. దంత ఆరోగ్యం బాగుంటేనే శరీర ఆరోగ్యం సమతుల్యంగా నిలుస్తుందనే వైద్యశాస్త్ర సూత్రం నేటి ఆధునిక పరిశోధనలతో మరింత బలపడింది. ఈ నేపథ్యంలో దంత వైద్యుల సేవలను స్మరించుకోవడం, వారి కృషిని గౌరవించడం, ప్రజల్లో నోటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం జాతీయ దంత వైద్యుల దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యాలుగా నిలుస్తున్నాయి. భారత దేశంలో దంత వైద్య రంగ అభివృద్ధి చరిత్రను పరిశీలిస్తే, స్వాతంత్ర్యానికి ముందు దంత చికిత్సలు ప్రధానంగా నగర కేంద్రాలకు మాత్రమే పరిమితమయ్యేవి. 1948లో ఏర్పడిన డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దేశంలో దంత విద్యా ప్రమాణాలు, వైద్యుల నమోదు విధానం, వృత్తి నైతిక నియమావళిని స్థిర పరిచింది. ఈ మండలి ఏర్పాటుతో దంత వైద్య విద్యకు ఒక పటిష్ఠమైన వ్యవస్థ ఏర్పడింది. అప్పటివరకు కొన్ని మునిసిపల్ ఆసుపత్రులలో మాత్రమే ఉన్న దంత చికిత్సా సేవలు క్రమంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల రూపంలో విస్తరించాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మూడు వందలకు పైగా దంత కళాశాలలు ఉన్నాయని అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. ప్రతి సంవత్సరం దాదాపు ఇరవై అయిదు వేలకుపైగా దంత వైద్య పట్టభద్రులు బయటకు వస్తున్నారు. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో దంత వైద్యుల కొరత స్పష్టంగా కనిపించడం ఒక వ్యత్యాసంగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం ప్రపంచ జనాభాలో సుమారు 60 నుండి 90 శాతం మంది పిల్లలు దంత కృమి రోగంతో బాధ పడుతున్నారు. వయోజనుల్లో దంత మాంస క్షయం, పళ్ల వాపులు, నోటి పూతలు వంటి సమస్యలు సాధారణమయ్యాయి. భారత దేశంలో నిర్వహించిన జాతీయ మౌఖిక ఆరోగ్య సర్వేల ప్రకారం ఐదు నుండి పది సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో దంత కృమి రోగం శాతం 50కి పైగా ఉంది. పెద్దవారిలో దాదాపు 85 శాతం మంది జీవితంలో ఏదో ఒక దశలో దంత మాంస వ్యాధులను అనుభవిస్తారని అంచనా. ఈ గణాంకాలు దంత వైద్యుల అవసరాన్ని మరింత స్పష్టంగా తెలియ జేస్తున్నాయి.దంత ఆరోగ్య సమస్యలు కేవలం నొప్పి లేదా దంత నష్టంతో ముగియవు. మధుమేహం, గుండె జబ్బులు, గర్భిణీలలో పూర్వ ప్రసవ సమస్యలు వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు నోటి ఆరోగ్యంతో ప్రత్యక్ష సంబంధం ఉందని ఆధునిక పరిశోధనలు నిరూపిస్తున్నాయి. నోటి లోపల ఉన్న సంక్రమణాలు రక్తప్రసరణ ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించి గుండె కవాటాలపై ప్రభావం చూపవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో దంత వైద్యుల పాత్ర కేవలం చికిత్సకే పరిమితం కాకుండా, సమగ్ర ఆరోగ్య పరిరక్షణలో కీలక భాగంగా మారింది. జాతీయ దంత వైద్యుల దినోత్సవ సందర్భంలో దేశవ్యాప్తంగా ఉచిత దంత పరీక్షా శిబిరాలు, పాఠశాలలలో అవగాహన సదస్సులు, గ్రామీణ ప్రాంతాలలో చలించే దంత చికిత్సా వాహనాల ద్వారా సేవలు అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో జాతీయ మౌఖిక ఆరోగ్య కార్యక్రమం అమలులో ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలోనే దంత చికిత్సా సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, అమలులో వనరుల కొరత, సిబ్బంది లోపం, ప్రజల్లో అవగాహనాభావం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. భారత దేశంలో దంత వైద్యుల నిష్పత్తి పట్టణ ప్రాంతాలలో సుమారు ఒక లక్ష మందికి ఒక దంత వైద్యుడు ఉండగా, గ్రామీణ ప్రాంతాలలో అది రెండు నుండి మూడు లక్షల మందికి ఒకరుగా పడిపోతుంది. ఇది ఆరోగ్య సేవల అసమానతకు సూచిక. దంత వైద్య విద్యపై భారీ వ్యయం, ప్రైవేట్ ప్రాక్టీసులపై ఆధారపడాల్సిన పరిస్థితి, ప్రభుత్వ నియామకాలలో పరిమిత అవకాశాలు యువ దంత వైద్యులకు సవాళ్లుగా మారుతున్నాయి. అదే సమయంలో ఆధునిక సాంకేతికత, లేజర్ చికిత్సలు, ఇంప్లాంట్లు, కాస్మెటిక్ డెంటిస్ట్రీ వంటి విభాగాలలో భారత దంత వైద్యులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. పాన్పరాగ్, గుట్కా, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు నోటి క్యాన్సర్‌కు దారితీస్తున్నాయి. భారతదేశం ప్రపంచంలోనే నోటి క్యాన్సర్ కేసుల్లో ముందంజలో ఉందని వైద్య పరిశోధనలు చెబుతున్నాయి. ప్రతి సంవత్సరం లక్షకు పైగా కొత్త నోటి క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని అంచనా. ఈ నేపథ్యంలో దంత వైద్యులు ప్రారంభ దశలోనే లక్షణాలను గుర్తించి చికిత్సకు మార్గనిర్దేశం చేయగలరు. గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రాణాలను కాపాడే బాధ్యత కూడా వారి భుజాలపై ఉంది. దంత వైద్యుల వృత్తి నైతికత కూడా అత్యంత ప్రాధాన్యమైన అంశం. అవసరం లేని చికిత్సలు సూచించడం, అధిక రుసుములు వసూలు చేయడం వంటి ఆరోపణలు అప్పుడప్పుడు వినిపిస్తున్నప్పటికీ, విస్తృతంగా చూస్తే దంత వైద్యులు సమాజానికి సేవాభావంతో పనిచేస్తున్నారు. వైద్య వృత్తి నమ్మకంపై నిలబడిన వ్యవస్థ. ఈ నమ్మకాన్ని కాపాడుకోవడం ప్రతి దంత వైద్యుడి ధర్మ బాధ్యత. నిరంతర వైద్య విద్య, సాంకేతిక పరిజ్ఞానం అప్‌డేట్ చేసుకోవడం, పరిశోధనల్లో పాల్గొనడం ద్వారా వారు తమ నైపుణ్యాన్ని పెంపొందించు కుంటున్నారు. పిల్లలలో చిన్ననాటి నుంచే దంత శుభ్రత అలవాట్లు పెంపొందించాలి. రోజుకు రెండుసార్లు పళ్లను తోమడం, చక్కెర పదార్థాల వినియోగం తగ్గించడం, ఆరు నెలలకు ఒకసారి దంత పరీక్ష చేయించుకోవడం వంటి సరళమైన అలవాట్లు అనేక సమస్యలను నివారించ గలవు. పాఠశాల స్థాయిలో మౌఖిక ఆరోగ్య పాఠ్యాంశాలు చేర్చడం, తల్లిదండ్రులలో అవగాహన పెంచడం ద్వారా సమాజం మొత్తం లాభపడుతుంది. ఈ దిశగా దంత వైద్యుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయి. జాతీయ దంత వైద్యుల దినోత్సవం కేవలం ఒక వృత్తి గౌరవదినం మాత్రమే కాదు; ఇది ప్రజారోగ్య చైతన్య దినం. దంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యక్తిగత స్థాయిలోనే కాక సామాజిక ఆర్థిక స్థాయిలోనూ నష్టాలు కలుగుతాయి. పని దినాల నష్టం, చికిత్స ఖర్చులు, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స వంటి అంశాలు దేశ ఆర్థిక వ్యవస్థపై భారంగా మారుతాయి. నివారణే ఉత్తమ చికిత్స అనే సూత్రాన్ని అనుసరించి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్య ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. భవిష్యత్తు దృష్ట్యా దంత వైద్య రంగం మరింత సాంకేతిక ఆధారితంగా మారుతోంది. త్రిమితి ముద్రణ పద్ధతులు, డిజిటల్ ఎక్స్-రేలు, కృత్రిమ మేధస్సు ఆధారిత నిర్ధారణ పద్ధతులు రంగంలో ప్రవేశిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు టెలీ-డెంటిస్ట్రీ సేవలను విస్తరించడం ద్వారా నిపుణుల సలహాలు సులభంగా అందించవచ్చు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో చౌకగా, అందుబాటులో ఉండే సేవలను అందించడం కాలానుగుణ అవసరం. మొత్తం మీద జాతీయ దంత వైద్యుల దినోత్సవం మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తుంది?నోటి ఆరోగ్యం మన సమగ్ర ఆరోగ్యానికి ద్వారం. దంత వైద్యులు ఆ ద్వారం వద్ద నిలబడి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే కవచంలా పనిచేస్తున్నారు. వారి సేవలను గౌరవించడం మాత్రమే కాక, ప్రతి పౌరుడూ దంత శుభ్రతను జీవితశైలిగా స్వీకరించడం ద్వారా ఈ దినోత్సవానికి నిజమైన అర్థం తీసుకురాగలం. ఆరోగ్యవంతమైన చిరునవ్వు ప్రతి మనిషి హక్కు. ఆ చిరునవ్వును నిలబెట్టే దంత వైద్యులకు జాతీయ దంత వైద్యుల దినోత్సవం సందర్భంగా కృతజ్ఞతాభివందనం తెలియ జేయడం సమాజం తరఫున ఒక కర్తవ్యంగా భావించాలి.

# హార్ముజ్ మూసివేతతో ప్రపంచం కుదేలైందా?

హార్ముజ్ సముద్ర మార్గం (జల సంధి) ప్రపంచంలో అతి ముఖ్యమైన జలమార్గాల్లో ఒకటి. ఇరాన్ ఉత్తర భాగంలో, ఒమన్ దక్షిణ భాగంలో ఉంది. పర్షియా గల్ఫ్‌ను ఒమన్ గల్ఫ్, అరేబియా సముద్రంతో కలిపే ఇరుకైన మార్గం.అత్యంత ఇరుకైన చోట కేవలం 33 కిలోమీటర్ల వెడల్పు మాత్రమే ఉంది. ఇది ఒక చిన్న మార్గం కావడం వల్లే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు 'గొంతు' లాంటిది. ఏ చిన్న అడ్డంకి వచ్చినా ప్రపంచ చమురు ధరలు ఆకాశాన్నంటుతాయి.. ఇప్పుడు జరుగుతున్న అమెరికా-ఇజ్రాయెల్ దాడుల తర్వాత మార్చి 2న ఈ మార్గం మూసివేస్తున్నామని ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. ఏ ఓడ ఈ మార్గం నుండి వెళ్లినా దాడి చేస్తామని హెచ్చరించింది. ఫలితం.. వాణిజ్య ఓడలు ఆగిపోయాయి. పెద్ద షిప్పింగ్ కంపెనీలు రవాణా ఆపేశాయి. ట్యాంకర్లు దాదాపు జీరోకి తగ్గాయి. కొన్ని ట్యాంకర్లపై దాడులు జరిగి 5కి పైగా ఓడలు దెబ్బ తిన్నాయి. 150కి పైగా ఓడలు ఆగిపోయాయి. హార్మోజ్ జల సంధి వాస్తవంగా మూసివేయబడింది. ప్రతి రోజూ సుమారు 20 మిలియన్ బ్యారెల్స్ ముడి చమురు, ఇతర ఇంధనాలు ఈ మార్గం గుండా ప్రపంచానికి వెళ్తాయి. ఇది ప్రపంచ మొత్తం చమురు వినియోగంలో సుమారు 20 శాతానికి సమానం. సముద్ర మార్గంలో వచ్చే చమురులో 25-30 శాతం ఇక్కడి నుంచే వస్తుంది. ద్రవ గ్యాస్ (ఎల్ఎన్‌జీ)లో కూడా సుమారు 20 శాతం ఈ మార్గం గుండా వెళ్తుంది. గల్ఫ్ దేశాలు - సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్, ఇరాన్ - వీటి చమురు ఎగుమతులు దాదాపు అన్నీ ఇక్కడి గుండానే వెళ్తాయి. ఆసియా దేశాలు ఎక్కువగా ఈ మార్గంపై ఆధారపడతాయి. చైనా అత్యధికం, ఆ తర్వాత భారత్, జపాన్, దక్షిణ కొరియా. ఈ మార్గం ద్వారా వెళ్లే చమురులో 84 శాతం ఆసియాకు వెళ్తుంది. ఇరాన్ ఉత్తర భాగాన్ని నియంత్రిస్తుంది కాబట్టి దాడి చేసి లేదా హెచ్చరించి మార్గాన్ని నియంత్రించగలదు. ఇది ఇరాన్‌కు పెద్ద వ్యూహాత్మక ఆయుధం. గతంలో కూడా ఇరాన్ ఇలాంటి హెచ్చరికలు చేసింది. కానీ ఈసారి అమలు చేసింది. దీని వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన దెబ్బ తగులుతోంది. చమురు ధరలు ఇప్పటికే 7 నుంచి 13 శాతం పెరిగాయి. వి100కి చేరే అవకాశం ఉంది. మన దేశం 85-90 శాతం చమురు



విదేశాల నుంచి తీసుకుంటుంది. అందులో సగం కంటే ఎక్కువ (సుమారు 50 శాతం) ఈ మార్గం గుండా వస్తుంది. రోజుకు 1.5 నుంచి 2.7 మిలియన్ బ్యారెల్స్. ఇరాక్, సౌదీ అరేబియా, యుఏఈ, కువైట్ నుంచి వచ్చే నూనె దాదాపు అన్నీ ఇక్కడి గుండానే.. దీంతో పాటు వంట గ్యాస్ (ఎల్‌పీజీ)లో 85 శాతం, ద్రవ గ్యాస్ (ఎల్ఎన్‌జీ)లో 55 శాతం ఈ మార్గం గుండా వస్తాయి.. ఈ మార్గం మూసివేత కొనసాగితే మన చమురు స్టాక్ కేవలం 40-45 రోజులకు సరిపోతుంది. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు భారంగా పెరుగుతాయి. ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుల జీవన ఖర్చు ఎక్కువవుతుంది. రూపాయి విలువ తగ్గుతుంది. వాణిజ్య లోటు పెరుగు తుంది. ఇది కేవలం చమురు సమస్యే కాదు. ఎగుమతులు ఆలస్యమవుతాయి. షిప్పింగ్ ఖర్చులు పెరుగుతాయి. గల్ఫ్‌లో పని చేసే 90 లక్షల మంది మనవాళ్ల భద్రత, సంపాదన ప్రమాదంలో పడతాయి. దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థపై భారీ ఒత్తిడి పడుతుంది. ఇరాన్‌కు ఇది ఏకైక ఆయుధం. అణు శక్తి, సైనిక బలం తక్కువైనా ఈ మార్గంతో ప్రపంచాన్ని బెదిరించగలదు. అమెరికా నావల్ ఫోర్సెస్ ట్యాంకర్లను రక్షించడానికి సిద్ధమవుతున్నాయి కానీ పరిస్థితి ఇంకా ప్రమాదకరంగా ఉంది. ఇలాంటి చోక్‌పాయింట్లు (ఇరుకైన మార్గాలు) ఎంత బలహీనమైన దేశానికైనా పెద్ద శక్తిని ఇస్తాయని ఇది నిరూపిస్తోంది. అందుకే భారత్ తక్షణం రష్యా నుంచి చమురు ఎక్కువ దిగుమతి చేసుకోవడం ఒక ప్రత్యామ్నాయం. మన వ్యూహాత్మక చమురు నిల్వలను (రాఖఖీ) ఉపయోగించాలి. దీర్ఘకాలంలో చమురు దిగుమతులను వైవిధ్య పరచాలి. సౌర శక్తి, గాలి శక్తి వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి.. ఇరాన్ యుద్ధం మనకు ఒక పెద్ద హెచ్చరిక - ఎనర్జీ భద్రతను స్వయం సమృద్ధిగా మార్చుకోవాలి. హార్ముజ్ సముద్ర మార్గం మూసివేత ప్రపంచానికి పెద్ద సంక్షోభం తెచ్చింది. భారత్ వంటి దేశాలు ఇంధన ధరల పెరుగుదలతో ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. ఇరాన్ యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే మూడో ప్రపంచ యుద్ధం అంచుకు వచ్చే ప్రమాదం ఉంది. అందుకే ఐక్య రాజ్యసమితి ద్వారా తక్షణం సంభాషణలు జరిపి యుద్ధాన్ని ఆపాలి. ఈ మార్గం తెరవాలి. యుద్ధం కొనసాగితే ప్రపంచమంతా నష్టపోతుంది. శాంతి, సంభాషణలు, దౌత్యం ద్వారా మాత్రమే ఈ సంక్షోభాన్ని అధిగమించాలి. భారత్ ఈ విషయంలో నాయకత్వం వహించాలి!

# శుక్రవారం నుండి ప్రారంభం కానున్న ప్రజా పాలన,

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని శుక్రవారం** నుండి ప్రారంభం కానున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. ఈ మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పరిసరాల పరిశుభ్రత ,పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ లక్ష్యంగా ఈ నెల 6 నుండి 15 వరకు నగర పాలక సంస్థ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, మొదటి రోజు శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎం ఎల్ ఏ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ విచ్చేస్తున్నారని, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలోభాగంగా పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్లు,కాలువలు శుభ్రం చేయడం, వాహనాల మరమ్మత్తులు, నీటి సరఫరా సమస్యల పరిష్కారం,అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడడం తదితర అనేక కార్యక్రమాలునిర్వహించనున్నట్లు తెలిపారు.డివిజన్ లలో ఈ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి కార్పొరేటర్లు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర, ఇ .ఇ. పివి. రామన్, డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఆసిస్టెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు,డి.ఇ. షాబాజ్, టిపిఎస్ నవీన్,ఆర్ ఓ ఆంజనేయులు,ఎ .ఇ తేజస్విని, మెప్మా టి ఎం సి మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపు

**సింగరేణి యాజమాన్యంపై ఏఐటీయూసీ నేతల హెచ్చరిక**

**అగ్నిధార న్యూస్ ,( రామగుండం):** సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునివ్వాల్సి వస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం గోదావరిఖనిలో జరిగిన ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో నవంబర్ 2024, మార్చి 2025లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించిన పలు డిమాండ్లను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని వారు ఆరోపించారు. ముఖ్యంగా స్వంత ఇంటి పథకం, పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులకు సంబంధించి సర్క్యులర్లు జారీ చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నదని విమర్శించారు.

మెడికల్ బోర్డు నిర్వహణను ఏసీబీ విచారణ పేరుతో నిలిపివేశారని, అనారోగ్యంతో ఉన్న అనేక మంది కార్మికులు మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసి సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు పిలుపు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏసీబీ కేసుతో సంబంధం లేకుండా మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసులకు సంబంధించిన కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించకుండా సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని చెప్పి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. జనరల్ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల నుంచి జీతం రికవరీ చేస్తామని జారీ చేసిన ఆదేశాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కొత్త గనులు కేటాయించకుండా సంస్థను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వేలం ప్రక్రియకు సంబంధం లేకుండా తెలంగాణలో ఉన్న కొత్త గనులను సింగరేణికి కేటాయించాలని కోరారు. అలాగే మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్‌మెన్ విభాగాలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, అవసరమైతే సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు.




ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు కే. సారయ్య, వై.వి. రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కే. వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు అక్బర్ అలీ, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, నాయకులు బాజీ సైదా, మల్లికార్జున్, రాంగోపాల్, రమేశ్, తిరుపతి, మల్లేష్, జీగురు రవిందర్, ఎం.ఆర్.సి. రెడ్డి, రంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జాతీయ సదస్సు

**కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది వేడుకల సందర్భంగా నిర్వహణ**

**అగ్నిధార న్యూస్ ,(ఖమ్మం):** భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపనకు నూరేళ్లు పూర్తయిన సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు గురువారం ఖమ్మం పట్టణంలోని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి హాల్, జూబ్లీ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సదస్సుకు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు బి. భాస్కర్ అధ్యక్షత వహించారు. ముందుగా మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించి విప్లవ జోహార్లు తెలిపారు. అనంతరం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జెండాను కేంద్ర కమిటీ సభ్యురాలు పి. తాన్య ఆవిష్కరించారు. అరుణోదయ సాంస్కృతిక కళాకారులు అమరవీరులను స్మరిస్తూ ఎర్రజెండా గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా పి. తాన్య మాట్లాడుతూ 1917లో రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవం అనంతరం ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు ఉద్యమాలకు పునాది పడిందన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతాల ప్రభావంతో భారత విప్లవకారులు కలిసి కమ్యూనిస్టు పార్టీని స్థాపించారని తెలిపారు. 1926లో తాష్కంట్‌లో జరిగిన మొదటి మహాసభతో ప్రారంభమైన కమ్యూనిస్టు ఉద్యమం నేటికి నూరేళ్లు పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. విప్లవకారులపై బ్రిటిష్ పాలకులు కుట్ర కేసులు పెట్టినా వారు వెనుదిరగలేదని, రైతు–కార్మిక పోరాటాలను విస్తృతంగా నిర్వహించారని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వారసత్వాన్ని కొనసాగిస్తూ భూమి కోసం, ప్రజల హక్కుల కోసం విప్లవ పోరాటాలు సాగాయని అన్నారు.



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆమె విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతాంగాన్ని దెబ్బతీసే నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి నిర్బంధ విధానాలు అమలు చేస్తున్నదని అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ నాయకుడు అశోక్ గాయల్ మాట్లాడుతూ కార్ల్ మార్క్స్, ఎంగెల్స్ రచించిన కమ్యూనిస్టు మేనిఫెస్టో ప్రపంచ పీడిత ప్రజలకు మార్గదర్శకమైందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రైతు, కార్మిక ఉద్యమాలు విస్తృతమయ్యాయని చెప్పారు. దేశంలో దోపిడి, పీడనలకు వ్యతిరేకంగా విప్లవ పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఆరెల్లి కృష్ణ, కె. విశ్వనాథ్, రైతు కూలీ సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్ తదితరులు మాట్లాడారు. చివరగా అమరవీరుల సంతాప తీర్మానాన్ని ఆమోదించి రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు.

# గోదావరి పుష్కరాల కోసం సమగ్ర డీపీఆర్ సిద్ధం

**మేయర్ మహంకాళి స్వామి**

**అగ్నిధార న్యూస్, ( రామగుండం):** వచ్చే సంవత్సరం జూన్‌లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ఘాట్‌ల నిర్మాణం, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన కోసం సమగ్ర డీపీఆర్ సిద్ధం చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.మున్సిపల్, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, కార్పొరేటర్లు, కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆయన గోదావరిఖని పుష్కర ఘాట్, మల్కాపూర్ శివారు, సింగరేణి ఇంటేక్ వెల్, గోలివాడ, జనగామ తదితర ప్రాంతాల్లో గోదావరి నదీ తీరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే పుష్కరాల సందర్భంగా పుష్కర స్నానానికి రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు రామగుండం ప్రాంతానికి వచ్చే అవకాశం ఉందన్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారని చెప్పారు.ఈ మేరకు డీపీఆర్ రూపొందించేందుకు ఇంజనీర్లతో కలిసి గోదావరి తీర ప్రాంతాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఏడాది ముందుగానే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పుష్కరాల ప్రారంభానికి ఆరు నెలల ముందే అవసరమైన అన్ని సౌకర్యాలను భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, డీఈఈలు షాభాజ్, జమీల్, చంద్రమౌళి, టీపీఎస్ నవీన్, నీటి పారుదల శాఖ డీఈ శరత్ బాబు, నాయకులు సింగరేణి శ్రీనివాస్, ఎస్‌కే కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎస్‌కే కన్సల్టెన్సీ రూపొందించిన పుష్కర ఘాట్‌ల మ్యాప్‌ను మేయర్ పరిశీలించారు.





## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి



**మేయర్ మహంకాళి స్వామి పిలుపు**

**అగ్ని ధార న్యూస్, ( రామగుండం):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 6 నుండి 15 వరకు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హాజరవుతారని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా నగరంలో ప్రత్యేక పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించనున్నట్లు మేయర్ వెల్లడించారు. రోడ్లు, కాలువల శుభ్రత, వాహనాల మరమ్మత్తులు, నీటి సరఫరా సమస్యల పరిష్కారం, అన్ని వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. డివిజన్లలో కార్యక్రమాలు విజయవంతం కావడానికి కార్పొరేటర్లు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్.ఇ గురువీర, ఈ.ఇ పి.వి. రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి.ఇ షాబాజ్, టిపిఎస్ నవీన్, ఆర్.ఓ ఆంజనేయులు, ఏ.ఇ తేజస్విని, మెప్మా టిఎంసి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"** వట్పల్లి రైతు వేదికలో ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ఆగ్రో ఫారెస్ట్రీ పథకం లో భాగంగా ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా గట్లపై టేకు మహాగని చెట్లను పెంచాలని మరియు ఉద్యాన శాఖ ద్వారా పొలం గట్లపై టేకు మహాగని చెట్లు నాటుకోవడానికి జూన్ మాసం రైతులకు అందజేస్తారని ఉద్యాన శాఖ అధికారిని కే మౌనిక రెడ్డి రైతులకు సూచించారు, పొలం గట్లపై చెట్లు నాట్టడం ద్వారా ఈదురు గాలులకు పంటలను సంరక్షించుకోవచ్చు అని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ దిగంబర్ పార్టీ సర్పంచ్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి సి ఓ శ్రీకాంత్ రెడ్డి ఏఈఓ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** సుల్తానాబాద్ పురపాలక కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పట్టణాలలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 06.03.26 నుండి 12.03. 26 వరకు పట్టణములో వార్డుల వారిగా పరిసరాల పరిశుభ్రత,పెండింగ్ ఫైల్స్ పూర్తి చేయడం, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నీటి ఏద్దడి సమస్యలు పరిష్కరించుట, అమృత్ పైపు లైన్లు త్వరితగతిన పూర్తి చేయుట, చెరువులలో ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థలను తొలగించుట ,పబ్లిక్ టాయిలెట్లను శుభ్రపరుచుట, ఇంటి పన్నుల వసూలు, కాలం చెల్లిన వాహనాలను మరియు ఇతర వస్తువులను తొలగించుటకు సంబంధించి మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమాలపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బిరుదు రాధా కృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత వార్డు కౌన్సిల్ సభ్యులు, మునిసిపల్ కమిషనర్ టి. రమేష్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడు వివాహానికి హాజరైన మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు దీపా దాస్ మున్షీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్మిక శాఖ మంత్రి చిత్తరంజన్ దాస్ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తదితరులు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు లయన్ చెన్న కిషన్ రెడ్డి

**జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు**

**శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నిరంతర ప్రజా సేవకుడిగా పేరుపొందిన లయన్ చెన్న కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, లయన్ చెన్న కిషన్ రెడ్డిని పూలమాలలు, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ చెన్న కిషన్ రెడ్డి సమాజ సేవలో ఎప్పటికప్పుడు ముందుండి పలు సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నిస్వార్థ సేవకుడని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఆహారం అందించడం, పేద ప్రజల కోసం ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించడం, ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయించడం వంటి కార్యక్రమాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివని,రైతులకు మార్గదర్శకత్వం ఇవ్వడం, వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఉచిత అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వంటి సేవా కార్యక్రమాలు నేటి యువతకు ఆదర్శప్రాయంగా నిలిచాయని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న చెన్న కిషన్ రెడ్డి భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టాలని మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ డా.మహేందర్ రెడ్డి,
జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య,జూలూరి రమేష్,
ఐనవోలు మహేందర్ రెడ్డి,
లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతి శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలో ఉన్నతి శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి దంపతులు దివ్యాంగులుకు చేయూతను ఇవ్వాలనే ఉదేశ్యయంతో మూడు చక్రాల బండ్లు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రతీ ఏడాదిన కూడా మార్చి 5వ తేదీన మా మనుమరాలు ఎర్ర ఇశానా పుట్టినరోజు సందర్బంగా ఫౌండేషన్ నుండి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు.వెంకటాపూర్ గ్రామానికి చెందిన మెరేమోని రాములమ్మ, చీపునుంతల గ్రామానికి చెందిన గోస్కె గీత, తలకొండపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల విష్ణు మొదలగు వారికి ట్రై సైకిల్స్ అందజేశారు. ఈ సందర్బంగా చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అంగవైకల్యం అనేది దేహానికి మాత్రమే. ఆత్మస్థైర్యానికి కాదు. మేధస్సుతో అలోచించి, అంగవైకల్యాన్ని జైయిశీచాలని మరియు మా ఫౌండేషన్ నుండి ఎల్లప్పుడూ చేయూతను ఇస్తామని.వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమాలో ఫౌండేషన్ కార్యదర్శి బండి రఘుపతి, సభ్యులు శ్రీరామ్ , వసపుల రమేష్, తుమ్మల యాదగిరి, గోస్కె శ్రీశైలం, గౌరిగే పార్వతలు, మూడవత్ శివ, మూడవత్ రాయుడు, లక్ష్మయ్య, తదితరులు పాలుగోన్నారు

## మహిళల భద్రత కోసం షీ టీమ్స్

## జిల్లా ఇన్‌చార్జి ఉషారాణి



**తాండూర్ :** మహిళల భద్రత కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నాయని మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్సై ఉషారాణి అన్నారు. మండలంలోని రేచిని జడ్పీహెచ్ఎస్ లో విద్యార్థులకు డ్రగ్స్, షీ టీమ్ మీద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళా చట్టాలు, డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు, షీ టీమ్ ప్రాముఖ్యత , మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, టీ సేఫ్ అప్లికేషన్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి వివరించారు. ఎవరైనా మహిళలను వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడినా ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 , రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ కానిస్టేబుల్స్ శ్రవణ్, జ్యోతి, పాఠశాల హెడ్ మాస్టర్ ప్రదీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిస్టరీగా గుండెపోటు మరణం..

## 12 రోజుల తర్వాత పూడ్చిన శవానికి పోస్టుమార్టం



**ఓదెల :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో కనికి రెడ్డి బాబు(61) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. అయితే కనికిరెడ్డి బాబు మృతిపై కుటుంబ సభ్యులకు అనుమానాలు రావడంతో పూడ్చిపెట్టిన శవాన్ని 12 రోజుల తర్వాత బయటకు తీసి గురువారం పోస్టుమార్టం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి అయిన బాబు తన వ్యవసాయ పొలంలో పశువులకు గడ్డి కోయడానికి వెళ్లాడు. అయితే బాబు అక్కడ మృతి చెంది ఉండడాన్ని గమనించిన పరిసర పొలం రైతు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా బాబు గుండెపోటుతో మరణించినట్లు మొదటగా భావించారు. అయితే బాబు శరీరంపై ఒకటి, రెండు చోట్ల గాయాలు కల్పించినట్లు కుటుంబ సభ్యులు ఆలస్యంగా గమనించారు. ఆ అనుమానం మూడు రోజుల తర్వాత మరింత బలపడడంతో బాబు మృతిలో ఏదో మిస్టరీ ఉందని, పూడ్చివేసిన శవానికి పోస్టుమార్టం జరిపించాలని పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు గురువారం పూడ్చిపెట్టిన శవాన్ని బయటకు తీయించి డాక్టర్లతో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ గౌడ్, ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్ గౌడ్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా ఓదెలలో పూడ్చిన శవానికి పోస్టుమార్టం నిర్వహించిన విషయం కలకలం రేపుతోంది. బాబు మృతి గుండెపోటేనా..? లేక ఎవరైనా హత్య చేశారా.. ? అనే విషయమై గ్రామస్తుల్లో చర్చ జరుగుతుంది. పోస్టుమార్టం నివేదికపై కుటుంబ సభ్యులు, గ్రామస్తుల్లో ఉత్కంఠ నెలకొంది.

## తొర్రూరు కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాట

**పాలకుర్తి :** నియోజకవర్గంలో కాంగ్రెస్ లో వర్గపోరు మరోసారి బయటపడింది. కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఓడిపోయిన కౌన్సిలర్ అభ్యర్థుల సంచలన వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్లుగా పోటీ చేసిన అభ్యర్థులు పొనుగోటి సోమేశ్వర్ రావు, పంజా కల్పన, జలగం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల వల్లే మేము ఓడిపోయాం. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకిరాల హరిప్రసాద్, కిశోర్ రెడ్డిలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపిటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాలి అంటే కోవర్టులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కోవర్టులంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. వారి సస్పెన్షన్ వరకు పోరాటం ఆపమని హెచ్చరించారు.

## పవిత్ర రంజాన్ మాసశీ పురస్కరించుకొని ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్ల పంపిణీ









**ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గశీలోని కడ్తాల్,ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి,కల్వకుర్తి, వెల్దండ మండలలోని దాదాపు 3,600 కు పైగా ముస్లిం మైనారిటీ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఖర్జూర పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగిస్తుందని అన్నారు,ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు ఆత్మశుద్ధికి,ఆధ్యాత్మిక సాధనకు నిదర్శనమని తెలిపారు,ప్రతి రోజు ఉపవాసాలు ఆచరిస్తూ మనసును పవిత్రంగా ఉంచుకోవడం, ప్రేమ, కరుణ, దానం వంటి గొప్ప విలువలను ఆచరణలో పెట్టడం రంజాన్ మాసం గొప్పతనమని,ఈ పవిత్ర సమయంలో తనవంతు చిరు కానుకగా ముస్లిం మైనారిటీ సోదరులకు ఖర్జూర పండ్లను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు,మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తనవంతు తోడ్పాటును అందిస్తానని తెలుపుతూ, పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాశీలో,స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,రఘు, లింగం,గణేష్, యాదయ్య, విజయ్, శ్రీపతి,శేఖర్,నాగిళ్ళ శివ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జింబాబ్వే జట్టుకు భారీ ఊరట





జింబాబ్వే క్రికెట్ జట్టుకు భారీ ఊరట లభించింది. ఎట్టకేలకు స్వదేశానికి వెళ్లే మార్గం సుగమమైంది. టీ20 ప్రపంచకప్-2026 టోర్నీలో జింబాబ్వే చిరస్మరణీయ విజయాలు సాధించిన విషయం తెలిసిందే.

**ఆస్ట్రేలియా, శ్రీలంకను ఓడించి**

భారత్- శ్రీలంక వేదికగా ఈ మెగా టోర్నీలో గ్రూప్-బి నుంచి శ్రీలంక, ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమన్‌లతో కలిసి జింబాబ్వే పోటీ పడింది. అనూహ్య రీతిలో మాజీ చాంపియన్లు ఆస్ట్రేలియా, శ్రీలంకను ఓడించి గ్రూప్ టాపర్‌గా సూపర్-8 చేరింది. అయితే, కీలక దశలో వెస్టిండీస్, టీమిండియా, సౌతాఫ్రికా చేతిలో ఓడి నిష్క్రమించింది.

**యుద్ధం కారణంగా**

ఈ నేపథ్యంలో మార్చి 2న భారత్ నుంచి జింబాబ్వే జట్టు స్వదేశానికి పయనం కావాల్సింది. కానీ ఇరాన్- ఇజ్రాయెల్, అమెరికాల యుద్ధం కారణంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. దీంతో గల్ఫ్ వేదికగా ప్రయాణించాల్సిన విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. ఫలితంగా జింబాబ్వే జట్టు బుధవారం వరకు ఇండియాలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో బ్యాచ్‌ల వారీగా భారత్‌ను వీడేందుకు జింబాబ్వే సిద్ధమైనట్లు ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. బుధవారం తొలి బ్యాచ్ స్వదేశానికి పయనం కాగా.. శుక్రవారం ఆఖరి బ్యాచ్ ఇండియా నుంచి బయల్దేరుతుందని తెలిపింది.

**అందుకే విడతల వారీగా**

ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని పేర్కొంది. తగినన్ని విమానాలు అందుబాటులో లేనందున విడతల వారీగా ఆటగాళ్లు జింబాబ్వేకు చేరుకుంటాడని బోర్డు వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం జింబాబ్వే జట్టు దుబాయ్ మీదుగా ఎమిరేట్స్ ఫ్లైట్‌లో వెళ్లాల్సింది. అయితే, యుద్ధ ప్రభావం కారణంగా అదిస్ అబాబా, ఇథియోపియా మీదుగా హరారేకు వారు చేరుకోనున్నట్లు సమాచారం. మరోవైపు.. వెస్టిండీస్ క్రికెట్ జట్టు సైతం భారత్‌లో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృ మూర్తి మరణం బాధాకరం



**చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్క జైపాల్ యాదవ్ మాతృమూర్తి గుర్క మంగమ్మ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు గట్టు తిమ్మప్ప,కడ్తాలు మండల లోని చల్లంపల్లి గ్రామం లో వారి నివాసంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నీ ఓదార్చి మంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్,లక్ష్మీ నరసింహ రెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రనికి చెందిన కటికెల పెంటయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. గ్రామ నాయకుల ద్వారా ఇట్టి విషయం తెలుసుకున్న, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఉప సర్పంచ్ కోటీశ్వర్ వార్డు సభ్యులు కుమార్, మల్లీశ్వరి జంగయ్య వెంకటయ్య నాయకులు యాదయ్య రవి కృష్ణ దశరథ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల కోసం కమిటీ

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# బిజినెస్

## బజాజ్ ఫైనాన్స్ స్టాక్ దూకుడు..
## భారీ లాభాల్లో ట్రేడింగ్




భారతదేశంలో ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ బజాజ్ ఫైనాన్స్ షేరు నేడు స్టాక్ మార్కెట్‌లో సానుకూలంగా ట్రేడ్ అవుతోంది. ఉదయం 11:41 గంటల సమయానికి ఈ షేరు క్రితం ముగింపు ధర 945.10 తో పోలిస్తే దాదాపు 0.97% (రూ. 9.11) పెరిగి రూ. 954.20 వద్ద కొనసాగుతోంది. మార్కెట్ గమనంలో ఈ స్టాక్ పటిష్టమైన స్థితిని ప్రదర్శిస్తోంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 5,96,238 కోట్లుగా ఉండగా, ఈ రంగంలో మార్కెట్ క్యాప్ పరంగా బజాజ్ ఫైనాన్స్ మొదటి స్థానంలో (ఖీజీనిని 1) కొనసాగుతుండటం విశేషం. కంపెనీ యొక్క ఇతర కీ మెట్రిక్స్ గమనిస్తే, దీని పి.ఇ (ఖఇ) రేషియో 33.09 గాను, షేరుకు వచ్చే ఆదాయం (ఇఖూ) 28.98 గాను ఉన్నాయి. ఈ స్టాక్ యొక్క 52 వారాల గరిష్ట ధర రూ. 1,102 కాగా, కనిష్ట ధర రూ. 821 గా నమోదైంది. అదనంగా, కంపెనీ 2.92% డివిడెండ్ యీల్డ్‌ను కలిగి ఉంది. ఇన్వెస్టర్లు బజాజ్ ఫైనాన్స్ యొక్క ఫండమెంటల్స్, టెక్నికల్ ఇండికేటర్లను పరిశీలిస్తూ మార్కెట్ కదలికలను నిశితంగా గమనిస్తున్నారు. ఈ కారణంతో బజాజ్ ఫైనాన్స్ షేర్లు స్టాక్ మార్కెట్లో సానుకూలంగా ట్రేడ్ అవుతున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## అమెజాన్‌లో మరోసారి లేఆఫ్‌లు..




## రోబోటిక్స్ టీమ్‌పై వేటు

ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌లో లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. ఈసారి రోబోటిక్స్ విభాగంలోని ఉద్యోగులపై వేటు పడింది. సుమారు 100 మంది వైట్‌కాలర్ ఉద్యోగులపై ప్రభావం పడినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులను ఉటంకిస్తూ 'రాయిటర్స్' తన కథనంలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో 16 వేల మంది ఉద్యోగులను అమెజాన్ తొలగించింది. మరిన్ని తొలగింపులు ఉంటాయని అప్పట్లోనే సంకేతాలు ఇచ్చింది. అందులోభాగంగానే ఇప్పుడు తాజా లేఆఫ్‌లు చేపట్టింది. ఇందులోభాగంగా అమెజాన్ గోదాముల్లో పనిని ఆటోమేషన్ చేసేందుకు రోబోలను డిజైన్ చేసే టీమ్‌పై వేటు పడింది. కస్టమర్లకు మెరుగైన సేవలందించేందుకు తమ టీమ్‌ను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటామని అమెజాన్ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే ఎంతమందిని తొలగించిందీ పేర్కొనకుండా లేఆఫ్‌లను ధ్రువీకరించింది. వేర్‌హౌస్‌లో కార్మికులకు సాయపడేందుకు రోబోటిక్ విభాగమైన బ్లూ జే.. గతేడాది అక్టోబర్‌లో రోబోలను ప్రదర్శించింది. అయితే, ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో ఈ ఏడాది జనవరిలో వీటి తయారీని నిలిపివేసింది. ఈ నేపథ్యంలోనే ఉద్యోగుల కోతలను ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగ ప్రవేశం, ఖర్చుల తగ్గింపులో భాగంగా

# సామాన్యుల కోసం పోస్టాఫీస్‌లో బెస్ట్ స్కీమ్

సామాన్య ప్రజలు తాము సంపాదించిన దాంట్లో కొంత పొదుపు చేయాలనుకుంటారు. అలాంటి వారందరికీ పోస్టాఫీసులో అద్భుతమైన పథకం ఉంది. అదే రికరింగ్ డిపాజిట్ స్కీమ్. ఎలాంటి రిస్క్ లేకుండా స్థిర ఆదాయ అందిస్తుంది. ప్రతి నెలా కొద్ది కొద్దిగా పొదుపు చేసుకుని 5 ఏళ్ల తరువాత పెద్ద మొత్తంలో డబ్బులు అందుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ హామీ ఉండడంతో ఇందులో ఎలాంటి రిస్క్ ఉండదు. క్రమం తప్పకుండా పొదుపు చేస్తే మంచి ఆదాయం పొందవచ్చు. ప్రతి నెలా వేతనం పొందే వ్యక్తులు, గృహిణులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేసే వారికి చాలా మంచి పథకం. మరి ఈ పథకానికి సంబంధించిన వివరాలు, వడ్డీ రేట్లు తెలుసుకుందాం. పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం ద్వారా ప్రస్తుతం వార్షిక వడ్డీ 6.7 శాతంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. త్రైమాసికానికి ఒకసారి చక్రవడ్డీ లెక్కిస్తారు. అంటే వడ్డీపైన వడ్డీ లభిస్తుంది. జనవరి నుంచి మార్చి 2026 వరకు ఇదే వడ్డీ రేటు లభిస్తుంది. నెలకు కనీసం రూ.100 పెట్టుబడితో రికరింగ్ డిపాజిట్ ఖాతా తెరవవచ్చు. ఆ తర్వాత రూ.10 గుణిజాలలో ఎంతైన జమ చేసుకోవచ్చు. ఈ పథకంలో ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. కాలపరిమితి 5 సంవత్సరాలుగా ఉంటుంది. 5 సంవత్సరాల మెచ్యూరిటీ టెన్యూర్ ఉంటుంది. క్రమం తప్పకుండా నెల నెలా పొదుపు చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని నెరవెర్చుకోవచ్చు. నెలకు రూ.11,111 జమ చేస్తూ వెళ్తే 5 ఏళ్లలో పెట్టుబడి మొత్తం రూ. 6,66,660 అవుతుంది. దీనిపై ఏడాదికి 6.7 శాతం వడ్డీ చొప్పున చూస్తే వడ్డీ రూపంలో రూ. 1,26,285 వస్తాయి. 5 సంవత్సరాలు పూర్తయితే మెచ్యూరిటీ నాటికి వడ్డీ, అసలు మొత్తం కలిపి రూ. 7,92,945 వస్తాయి. అంటే దాదాపు రూ.8 లక్షలు చేతికి అందుతాయి. ఈ రికరింగ్ డిపాజిట్ పథకంలో పెట్టుబడి పెట్టేవారికి వడ్డీ మాత్రమే కాకుండా మరికొన్ని అదనపు ప్రయోజనాలు ఉన్నాయి. ఏడాది పాటు వాయిదాలు చెల్లించిన తర్వాత మీ డిపాజిట్ నుంచి కొంత రుణంగా తీసుకోవచ్చు. అనుకోని ఖర్చులు ఎదురైనప్పుడు ఈ లోన్ సదుపాయం ఉపయోగపడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో డబ్బు అవసరమై అకౌంట్ క్లోజ్ చేసి అందులోని డబ్బులు మొత్తం తీసుకోవచ్చు. అయితే 3 ఏళ్లు పూర్తయిన తర్వాతే ఖాతా క్లోజ్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ పథకంలో చేరేందుకు సమీప పోస్టాఫీసుకి వెళ్లి వివరాలు, కావాల్సిన డాక్యుమెంట్లు అందించి కనీస పెట్టుబడి ఇస్తే ఖాతా ఓపెన్ చేస్తారు. అయితే, పోస్టాఫీసు పథకాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను కేంద్ర ప్రభుత్వం సమీక్షిస్తుంది. కొన్నిసార్లు మార్చవచ్చు, కొన్నిసార్లు యథాతథంగా కొనసాగించే అవకాశం ఉంటుంది.




## నెమ్మదించిన సేవల రంగ వృద్ధి



దేశీయ సేవల రంగ వృద్ధి ఈ ఏడాది ఫిబ్రవరిలో స్వల్పంగా నెమ్మదించింది. కొత్త ఆర్డర్లలో పెరుగుదల 13 నెలల కనిష్ఠానికి పడిపోవడం ఇందుకు కారణం. ద్రవ్యోల్బణం పెరగడం, గిరాకీ ఓ మోస్తరుగానే పుంజుకోవడమూ ప్రభావం చూపిందని ఓ నెలవారీ సర్వే తెలిపింది. హెచ్‌ఎస్‌బీసీ ఇండియా సర్వీసెస్ పీఎంఐ బిజినెస్ యాక్టివిటీ సూచీ ఫిబ్రవరిలో 58.1 పాయింట్లకు తగ్గింది. జనవరిలో ఇది 58.5 పాయింట్లుగా ఉంది. పీఎంఐ పరిభాషలో సూచీ 50 పాయింట్ల ఎగువన ఉంటే ఆ రంగంలో వృద్ధి ఉన్నట్లు; దిగువన ఉంటే క్షీణతగా పరిగణిస్తారు. ఫిబ్రవరిలో పీఎంఐ సూచీ 50 పాయింట్ల ఎగువన ఉన్నందున.. వృద్ధి ఉన్నప్పటికీ, జనవరితో పోలిస్తే స్వల్పంగా నెమ్మదించింది. పోటీ పెరగడంతో కొత్త ఆర్డర్ల రాక నెమ్మదించిందని హెచ్‌ఎస్‌బీసీ ముఖ్య ఆర్థికవేత్త ప్రంజుల్ భండారి తెలిపారు. అంతర్జాతీయంగా విక్రయాలు పుంజుకోవడంతో, దానికి తగ్గట్లుగా నియామకాలను కంపెనీలు పెంచుకున్నాయని పేర్కొన్నారు. క్లయింట్ల ఎంక్వయిరీలు అధికంగా ఉండటం, మార్కెటింగ్ చర్యల వల్ల కొన్ని విభాగాల్లో విక్రయాలు పెరిగేందుకు తోడ్పడ్డాయని సర్వే వెల్లడించింది. పోటీ పరిస్థితులు పెరగడం వల్ల వృద్ధిపై ప్రభావం పడిందని కొన్ని కంపెనీలు తెలిపాయి. గత ఆగస్టు తర్వాత అంతర్జాతీయ విక్రయాల్లో వేగవంత వృద్ధి నమోదైనట్లు తెలిపింది. కంపెనీల నిర్వహణ వ్యయాలు గణనీయంగా పెరిగాయని, గత రెండున్నరేళ్లలోనే గరిష్ఠంగా నమోదయ్యాయని వివరించింది. దీంతో ఈ వ్యయాల భారంలో చాలా వరకు క్లయింట్లకే కంపెనీలు బదిలీ చేశాయని పేర్కొంది.

# రషీద్ ఖాన్‌పై వేటు..
# అఫ్గనిస్తాన్‌కు కొత్త కెప్టెన్




అఫ్గనిస్తాన్ మేటి స్పిన్నర్ రషీద్ ఖాన్‌పై వేటు పడింది. టీ20 కెప్టెన్సీ నుంచి అఫ్గన్ క్రికెట్ బోర్డు అతడిని తొలగించింది. రషీద్ ఖాన్ స్థానంలో ఓపెనింగ్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించింది. ఇందుకు సంబంధించి ఏసీబీ గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. శ్రీలంకతో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్ నుంచి ఇబ్రహీం జద్రాన్ అఫ్గన్ టీ20 జట్టు సారథిగా వ్యవహరిస్తాడని తెలిపింది. ఈ సందర్భంగా రషీద్ ఖాన్ కెప్టెన్సీలో జట్టు సాధించిన చిరస్మరణీయ విజయాన్ని ఏసీబీ ప్రస్తావించింది. "అఫ్గనిస్తాన్ టీ20 జట్టు కెప్టెన్‌గా రషీద్ ఖాన్ పదవీ కాలంలో జట్టు గుర్తుండిపోయే విజయాలు సాధించింది. ముఖ్యంగా 2024 టీ20 ప్రపంచకప్ టోర్నీలో ఏకంగా సెమీ ఫైనల్‌కు చేరుకుంది. అయితే, ఏసీబీ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని యాజమాన్యంలో మార్పులు తీసుకువచ్చింది. కొత్త హెడ్‌కోచ్ వచ్చారు. అదే విధంగా కెప్టెన్‌ను కూడా మార్చాలని నిర్ణయించుకున్నాం. రషీద్ ఖాన్ డిప్యూటీగా పనిచేసిన ఇబ్రహీం జద్రాన్‌కు పగ్గాలు అప్పగించాము. రషీద్ ఖాన్ సేవలను మేము ప్రశంసిస్తున్నాం. అలాగే ఇబ్రహీం జద్రాన్ తన కొత్త,అతి ముఖ్యమైన పాత్రలో రాణించాలని కోరుకుంటున్నాం" అంటూ అఫ్గనిస్తాన్ చీఫ్ సెలక్టర్ అహ్మద్ షా సలీమనిఖిల్ ప్రకటన విడుదల చేశాడు. కాగా మార్చి 13, 15, 17 తేదీల్లో అఫ్గనిస్తాన్- శ్రీలంక మధ్య షార్జాలో మూడు టీ20లు, దుబాయ్‌లో మార్చి 20, 22, 25 మూడు వన్డేలకు షెడ్యూల్ ఖరారైంది. ఇందుకు సంబంధించి జట్లను ఏసీబీ తాజాగా ప్రకటించింది.

**టీ20 ప్రపంచకప్-2026లో అఫ్గనిస్తాన్ వైఫల్యం**

గత ఎడిషన్ ప్రభావంతో ఓ మోస్తరు అంచనాలతో బరిలోకి దిగిన అఫ్గనిస్తాన్ ఈసారి నిరాశపరిచింది. గ్రూప్-డి నుంచి సౌతాఫ్రికా, న్యూజిలాండ్, యూఏఈ, కెనడా జట్లతో పోటీపడిన అఫ్గన్ జట్టు.. నాలుగింట కేవలం రెండు విజయాలే సాధించింది. ఫలితంగా సూపర్-8కు చేరకుండానే నిష్క్రమించింది. ఈ క్రమంలో జొనాథన్ ట్రాట్ హెడ్‌కోచ్‌గా తప్పుకోగా.. స్థానంలో కొత్త హెడ్ కోచ్‌గా రిచర్డ్ పైబస్‌ను నియమించింది ఏసీబీ. శ్రీలంకతో సిరీస్ సందర్భంగా కోచ్‌గా అతడు బాధ్యతలు చేపట్టనున్నాడు.

**శ్రీలంకతో టీ20 సిరీస్‌కు అఫ్గన్ జట్టు**

ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మనుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), నూర్ రెహమాన్ (వికెట్ కీపర్), సెదిఖుల్లా అటల్, దర్విష్ రసూలీ, షాహిదుల్లా కమల్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీ, షరాపుద్దీన్ అష్రఫ్, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, ముజీబ్ ఉర్ రహ్మాన్, జియా ఉర్ రహ్మాన్ షరీఫీ, ఫరీద్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్

**శ్రీలంకతో వన్డే సిరీస్‌కు అఫ్గన్ జట్టు**

హష్మతుల్లా షాహిదీ (కెప్టెన్), రహ్మత్ షా (వైస్ కెప్టెన్), రహ్మనుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇక్రామ్ అలీఖిల్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, సెదీఖుల్లా అటల్, దర్విష్ రసూలీ, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, నంగ్యాల్ ఖరోటీ, జియా ఉర్ రహ్మాన్ షరీఫీ, ఫరీద్ అహ్మద్, బిలాల్ సమీ.

## ఐదు రోజులుగా కోల్‌కతాలోనే..
## మమ్మల్ని ఎప్పుడు పంపిస్తారు..!



పశ్చిమాసియాలో యుద్ధం ప్రభావం వెస్టిండీస్ జట్టుపై పడింది. పొట్టి ప్రపంచకప్ సూపర్ 8 మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో ఓడిన విండీస్ బృందం ఇంకా కోల్‌కతాలోనే ఉండిపోయింది. యుద్ధం కారణంగా విమాన సర్వీసులు రద్దైన నేపథ్యంలో కరీబియన్ ఆటగాళ్లు స్వదేశం వెళ్లేందుకు పడిగాపులు కాస్తున్నారు. హెడ్‌కోచ్ డారెన్ సమీ (ఋఖతీవఅ ూఋఎఎ) అయితే.. తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. నేను ఇంటికి వెళ్లాలనుకుంటున్నా అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో మార్చి 1 ఆదివారం సెమీస్ బెర్తు కోసం భారత్, వెస్టిండీస్ తలపడ్డాయి. కానీ, ఆ మ్యాచ్‌లో సంజూ శాంసన్ విధ్వంసంతో విండీస్ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. అమెరికా, ఇజ్రాయేల్ -- ఇరాన్ యుద్ధం కారణంగా వారిని వెంటనే పంపించలేని పరిస్థితి. దాంతో.. ఆ రోజు నుంచి ఇప్పటివరకూ కరీబియన్ ఆటగాళ్లు కోల్‌కతాలోనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఆ జట్టు హెడ్‌కోచ్ డారెన్ సమీ ఎక్స్ పోస్ట్‌లో తన ఆవేదనను వ్యక్తం చేశాడు. 'నేను ఇంటికి వెళ్లాలనుకుంటున్నా. మమ్మల్ని ఎప్పుడు పంపిస్తారో చెప్పండి. మేము కోల్‌కతాలోనే ఉండి ఐదు రోజులైంది. ఈరోజు.. రేపు.. కాంటే వచ్చే వారం.. ఏదో ఒక రోజు పంపిస్తామని అయినా చెప్పండి' అని సమీ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. సమీ పోస్ట్‌లో వెస్టిండీస్ క్రికెట్‌గానీ, భారత క్రికెట్ నియంత్రణ మండలిగానీ ఇంకా స్పందించలేదు.

# స్పోర్ట్స్

## జింబాబ్వే జట్టుకు భారీ ఊరట




జింబాబ్వే క్రికెట్ జట్టుకు భారీ ఊరట లభించింది. ఎట్టకేలకు స్వదేశానికి వెళ్లే మార్గం సుగమమైంది. టీ20 ప్రపంచకప్-2026 టోర్నీలో జింబాబ్వే చిరస్మరణీయ విజయాలు సాధించిన విషయం తెలిసిందే.

**ఆస్ట్రేలియా, శ్రీలంకను ఓడించి**


భారత్- శ్రీలంక వేదికగా ఈ మెగా టోర్నీలో గ్రూప్-బి నుంచి శ్రీలంక, ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమన్‌లతో కలిసి జింబాబ్వే పోటీ పడింది. అనూహ్య రీతిలో మాజీ చాంపియన్లు ఆస్ట్రేలియా, శ్రీలంకను ఓడించి గ్రూప్ టాపర్‌గా సూపర్-8 చేరింది. అయితే, కీలక దశలో వెస్టిండీస్, టీమిండియా, సౌతాఫ్రికా చేతిలో ఓడి నిష్క్రమించింది.

**యుద్ధం కారణంగా**

ఈ నేపథ్యంలో మార్చి 2న భారత్ నుంచి జింబాబ్వే జట్టు స్వదేశానికి పయనం కావాల్సింది. కానీ ఇరాన్- ఇజ్రాయెల్, అమెరికాల యుద్ధం కారణంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. దీంతో గల్ఫ్ వేదికగా ప్రయాణించాల్సిన విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. ఫలితంగా జింబాబ్వే జట్టు బుధవారం వరకు ఇండియాలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో బ్యాచ్‌ల వారీగా భారత్‌ను వీడేందుకు జింబాబ్వే సిద్ధమైనట్లు ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. బుధవారం తొలి బ్యాచ్ స్వదేశానికి పయనం కాగా.. శుక్రవారం ఆఖరి బ్యాచ్ ఇండియా నుంచి బయల్దేరుతుందని తెలిపింది.

**అందుకే విడతల వారీగా**

ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని పేర్కొంది. తగినన్ని విమానాలు అందుబాటులో లేనందున విడతల వారీగా ఆటగాళ్లు జింబాబ్వేకు చేరుకుంటాడని బోర్డు వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం జింబాబ్వే జట్టు దుబాయ్ మీదుగా ఎమిరేట్స్ ఫ్లైట్‌లో వెళ్లాల్సింది. అయితే, యుద్ధ ప్రభావం కారణంగా అదిస్ అబాబా, ఇథియోపియా మీదుగా హరారేకు వారు చేరుకోనున్నట్లు సమాచారం. మరోవైపు.. వెస్టిండీస్ క్రికెట్ జట్టు సైతం భారత్‌లో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.



# గ్లింప్స్‌తోనే భయపెట్టిన నాగచైతన్య

'అతీంద్రియ శక్తి మేల్కోన్నప్పుడు..సృష్టి ధర్మం తప్పినప్పుడు..విధి ఒక వృషకర్మను ఎంచుకుంటుంది' అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో 'వృషకర్మ' గ్లింప్స్ రిలీజ్ అయింది. 'విరూపాక్ష'ఫేం కార్తిక్ దండు దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా నటించిన తాజా చిత్రం 'వృషకర్మ'. ఇందులో చైతూకి జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తోంది. జయరామ్, స్పర్ష్ శ్రీవాస్తవ, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా రిలీజ్ అయిన ఈ మూవీ గ్లింప్స్‌లో నాగ చైతన్య లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. గత చిత్రాలతో పోలిస్తే ఆయన బాడీ లాంగ్వేజ్ గ్రేడ్ చాలా కొత్తగా ఉంది. గ్లింప్స్‌తోనే భయపెట్టేశారు. అజనీష్ లోక్‌నాథ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ గ్లింప్స్‌కు ప్రాణం పోసింది. బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ , సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# శివాజీ కొత్త సినిమాకి సూపర్ ఆఫర్

టాలీవుడ్ ఇండస్ట్రీలో హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న వారిలో శివాజీ, లయ కూడా ఉంటారు. వీరిద్దరూ చాలా సంవత్సరాల తర్వాత సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని అనే చిత్రంలో కలిసి నటించారు.సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై శివాజీ నిర్మించాడు. ఈ సినిమాని మొదట ఈటీవీ విన్ ఓటీటీలో నేరుగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు సంబంధించిన విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు. ఆ తర్వాత సడన్గా ఈ చిత్రాన్ని ఓటీటీలో కాకుండా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే ఈ మూవీని మార్చి 6వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. గత కొంతకాలంగా చిన్న సినిమాలకు టికెట్ రేట్లను తగ్గిస్తూ వస్తున్న విషయం మనకు తెలిసిందే. దానితో కంటెంట్ బాగున్న చిన్న సినిమాలకు మంచి కలెక్షన్లు వస్తున్నాయి. ఇక సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని మూవీ బృందం కేవలం టికెట్ రేట్లను తగ్గించడం మాత్రమే కాకుండా మరో సూపర్ సాలిడ్ ఆఫర్ను కూడా అనౌన్స్ చేసింది. తాజాగా ఈ మూవీ యూనిట్ సింగల్ స్క్రీన్ ఉన్న థియేటర్లలో నలుగురు కలిసి టికెట్ తీసుకున్నట్లయితే 499 రూపాయలకే నాలుగు టికెట్లు మరియు ఒక పాప్‌కార్న్ ఇస్తామని, అదే మల్టీప్లెక్స్ థియేటర్లలో నలుగురికి పాప్‌కార్న్ తో కలిపి టికెట్ ధర కేవలం 699 రూపాయలే అని ప్రకటించారు. మరి ఈ ఆఫర్ ఈ సినిమా కలెక్షన్లపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో చూడాలి.



# మీ చెల్లెలు షాట్ స్కట్ వేసుకుంటే రేప్ చేయాలని మీకు అనిపిస్తుందా

నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వరలక్ష్మీ శరత్‌కుమార్ ఇప్పుడు డైరెక్షన్‌లోకి అడుగు పెట్టింది. ఆమె స్వీయ దర్శకత్వంలో ప్రియమణి, ప్రకాష్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సరస్వతి'.మార్చి 6న ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉండటంతో.. ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూస్ ఇస్తున్నారు. ఇందులో భాగంగానే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వరలక్ష్మి శరత్ కుమార్ మహిళల డ్రెస్సింగ్‌పై షాకింగ్ కామెంట్స్ చేసింది. మహిళలు వేసుకునే బట్టల కారణంగానే చాలా తప్పులు జరుగుతున్నాయని కొంతమంది మెన్స్ అభిప్రాయపడుతున్నారు.. దీనిపై మీరు ఏమంటారు అని యాంకర్ ప్రశ్నించగా.. 'మీకు ఒక చెల్లి ఉంది. ఆ చెల్లి ఒక షాట్ స్కట్ వేసుకుని వెళ్తుంది.. తనని రేప్ చేయాలని మీకు అనిపిస్తుందా? అనిపించదు కదా. ఇప్పుడు మగాళ్లు కూడా ఒక జీన్ ప్యాంట్ ఎంత ఒనీలి ఉంటుంది అంటే బెండ్ చేస్తే మొత్తం తెలుస్తుంది. అలాఅని నేను పోయి వాడిని జంప్ చేసి ఇలా చెయ్, అలా చెయ్ అని చెప్పను కదా.. ఇప్పుడు ఇన్నర్ వేర్ అనేది అందరూ ఉపయోగిస్తారు. మీరు కూడా చెడ్డీలు వేసుకుంటారు. మీది అందరికి కనిపిస్తది పర్వాలేదు. కానీ ఒక ఉమెన్ ది బ్రా స్ట్రాప్ బయటకు కనిపిస్తే చాలు గోల గోల చేస్తారు. లైఫ్ మొత్తం పోయింది అన్నట్లు చేస్తారు. ఏం ఉంది అందులో ఒక ఇన్నర్ వేర్ అంతే కదా. ఊరికే జడ్జ్ చేస్తారు ఎందుకు.. వాళ్ల బాడీ వాళ్ల ఇష్టం కదా. ఇప్పుడు మీ అమ్మతో, చెల్లితో మీకు అలాంటి ఫీల్ లేనప్పుడు బయట అమ్మాయి దగ్గర ఎందుకు ఆ ఫీల్ వస్తుంది' అంటూ ఫైర్ అయింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సంచనలంగా మారాయి.



# మరో ఓటీటీకి 'లాల్ సలామ్' .. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

తమిళ హీరో రజనీకాంత్ ప్రత్యేక పాత్రలో నటించిన చిత్రం 'లాల్ సలామ్'.. 2024 విడుదలైన ఈ మూవీ ఇప్పటికే సన్ నెక్ట్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే, తాజాగా హిందీ వర్షన్ ఓటీటీలోకి వచ్చేసింది.రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్ సంతోష్ ప్రధాన పాత్రల్లో నటించిగా రజనీకాంత్ అతిథి పాత్రలో కనిపించారు. 'లాల్ సలామ్' మూవీ సన్ నెక్ట్స్(ూబఅ చీఞ)లో తెలుగు, తమిళ్ వర్షన్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. హిందీ వర్షన్ జియోహాట్‌స్టార్‌లో అందుబాటులో ఉంది. ఈ క్రమంలో తాజాగా హిందీ వర్షన్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియోలో కూడా స్ట్రీమింగ్ అవుతుంది. కానీ, ఈ మూవీని చూడాలంటే అదనంగా రెంట్ చెల్లించాల్సి ఉందని పేర్కొనడం విశేషం. ఇప్పటికే ఒక ఓటీటీలో ఉచితంగా చూసే అవకాశం ఉన్న ఈ మూవీకి అదనంగా రెంట్ చెల్లించేలా షరతు పెట్టడం కాస్త ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సుమారు రూ. 90 కోట్ల బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కేవలం రూ. 52 కోట్లు మాత్రమే రాబట్టి భారీ డిజాస్టర్‌గా మిగిలిపోయింది. 'లాల్ సలామ్' కథ మొత్తం 1990ల కాలం బ్యాక్‌డ్రాప్‌తో నడుస్తోంది. మొయిదీన్ భాయ్ (రజనీకాంత్) కుమారుడు సంషి (విక్రాంత్), గురు (విష్ణు విశాల్) స్నేహితులు. షంషుద్దీన్ (విక్రాంత్)ను క్రికెటర్‌ను చేయాలన్నది తండ్రి కల. అనుకున్నట్లు గానే సంషి రాష్ట్ర రంజీ జట్టుకు ఆడటానికి ఎంపికవుతాడు. ఈ క్రమంలో ఆ ఊళ్లో త్రీస్టార్ – ఎంసీసీ టీమ్స్ మధ్య జరిగే క్రికెట్ ఆటతో రెండు మతాల మధ్య గొడవ మొదలౌతుంది. ఆ గొడవలోనే షంషుద్దీన్ చేతిని నరికేస్తాడు గురు అలియాస్ గురునాథం (విష్ణు విశాల్).. దాడి చేసిన గురు కూడా మొయిదీన్ భాయ్‌కి ప్రాణ స్నేహితుడు అయిన (ఫిలిప్ లివింగ్‌స్టోన్) కుమారుడు కావడం విశేషం. హిందూ ముస్లింలు ఐకమత్యంగా ఉండే ఆ ఊరిలో క్రికెట్ వల్ల మత కల్లోలంగా మారుతుంది. ముంబైలో వ్యాపారావేత్తగా రాణిస్తున్న మొయిద్దీన్ అ గ్రామానికి తిరిగొస్తాడు. కుమారుడి చేయి నరికిన స్నేహితుడి కుటుంబాన్ని మొయిదీన్ ఏం చేస్తాడు..? క్రికెట్‌లో గొడవలకు కారణం ఏంటి..? సంషి, గురు ప్రాణ స్నేహితుల మధ్య చిచ్చు ఎలా మొదలైంది..? తన కొడుకు చేయి నరికిన గురును మొయిద్దీన్ ఏం చేశాడు..? అనేది తెలియాలంటే జూన్ 6న సన్ నెక్ట్స్‌లో లాల్ సలామ్ చూడాల్సిందే.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com